కరీంనగర్ వార్త
శుక్రవారం 16, డిసెంబర్ 2022 | 16 పేజీలు



## సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి రెడ్ క్రాస్ వారి గోల్డ్ మెడల్ ప్రధానం




2లో...



### గ్రామాల్లోనూ
# గంజాయి గబ్బు

విచ్చల విడిగా గంజాయి వాడకం

ఇతర జిల్లాల నుండి సరఫరా

నాడు పట్టణాలకే పరిమితం

నేడు గ్రామాలకు పాకిన గంజాయి భూతం

కళాశాల, పాఠశాలల విద్యార్థులే లక్ష్యం

యువత డబ్బులకై చోరీలు, ఇతరులపై దాడులు

మత్తులో డబ్బులకై తల్లిదండ్రులపై దాడులు

పెడదారిన పడుతున్న యువత

గంజాయి కట్టడిలో పోలీసులు విఫలం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విద్యార్థులు యుక్త వయస్సులో విద్యాబుద్ధులు నేర్చుకొని, ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగం పొంది కుటుంబానికి, ఊరికి మంచి పేరు తెస్తాడని తల్లిదండ్రులు కలలు కంటుంటే వీరు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. కొందరు విద్యార్థులైతే గంజాయికి అలవాటుపడి జీవితాన్ని నాశనం చేసుకుంటుటున్నారు. యువత మత్తు పదార్థాలకు అలవాటుపడుతూ చోరీలకు, ఇతరులపై దాడులు, ప్రమాదాలకు పాల్పడడం, ప్రేమ వ్యవహారాలు తదితర కారణలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వక పోతే దాడులు చేస్తున్నారు. కొందరు యువకులు ఎక్కువ గంజాయి తీసుకునే వారు సైకోలుగా మారి అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా, ఇతరులతో ఘర్షణలకు పాల్పడుతూ కేసుల పాలై కుటుంబ సభ్యులను పోలీస్‌స్టేషన్‌ల చుట్టూ తిప్పుతున్నారు.

2లో...



### ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే
# బిజెపి అధికారంలోకి రావాలి

కేంద్రం నిధులు ఇస్తున్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం లేదు

తెలంగాణ సెంటిమెంట్‌తో రాజకీయ లబ్ధి పొందింది కేసీఆర్

కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలైంది

దోచుకో, దాచుకో ఇదే కేసీఆర్ పాలన

నిరుపేదలందరికీ బిజెపి ప్రభుత్వం ఏర్పడితే ఇళ్లు నిర్మిస్తాం

అభివృద్ధిని కోరుకునే ప్రతీ ఒక్కరు బిజెపితో కలిసి రావాలి

ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే, బిజెపి అధికారంలోకి రావాలని, బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. గురువారం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించిన 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. బిజెపి నిర్వహిస్తున్న ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. 1403 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తయిందని,ఇక్కడితో పాదయాత్ర ఆగదని స్పష్టం చేశారు. ప్రజల గోసలు తెలుసుకొని వాటీని తీర్చాడానికే బిజెపి ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టిందన్నారు.

2 లో..

### ప్రైవేట్ కాలేజీల
# ఫీ "జులుం"

8 లో..



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలో ఇంటర్ విద్యార్థుల కోసం పదుల సంఖ్యలో ప్రైవేటు కళాశాలలు వెలిసాయి. పట్టణంలో ఒక ప్రైవేటు జూనియర్ కళాశాల విద్యార్థుల సంఖ్య పెంచుకోవడానికి వివిధ మార్గాలను ఎంచుకుంటున్నారు. ప్రతిఏటా కళాశాల అధ్యాపకయులను పదవ తరగతి పరీక్షలు రాసిన తర్వాత ఇంటికి వెళ్లి మా కళాశాలలో అడ్మిషన్లు తీసుకోండి అని అభ్యర్థిస్తున్నారు. ఇతర సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులను మీకు స్కాలర్షిప్ వస్తుంది. మీరు ఫీజు చెల్లించనవసరం లేదని చెప్తున్నారు. మా కళాశాలలో అడ్మిషన్ తీసుకోమని మొదట చెప్తున్నారు.

### మన ఊరు - మన బడి
# పనులు త్వరగా పూర్తి కావాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో మన ఊరు – మన బడి కింద చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

2లో...



### చివరి రోజు భారీగా
# నామినేషన్‌లు




93 నామినేషన్‌లు దాఖలు చేసిన అభ్యర్థులు
మద్దతు దారులతో తరలి వచ్చిన అభ్యర్థులు

2లో...

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) ఎన్నికల నామినేషన్ ఘట్టం ముగిసింది. చివరి రోజున భారీగా అభ్యర్థులు వారి మద్దతు దారులతో తరలి వచ్చి నామినేషన్‌లను అందజేశారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే బిజెపి అధికారంలోకి రావాలి

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యమంత్రి కేసీఆర్ అహంకారాన్ని ప్రజలు చెత్త కుప్పలో వేసే రోజులు దగ్గర పడ్డయని వాఖ్యనించారు.కేసీఆర్ ప్రభుత్వం అవినీతి,అరాచక,ప్రజ వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో అవలంబిస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు.సభకు వచ్చేటప్పుడు తన పర్యటనను కూడా ఆపే ప్రయత్నం చేశారని ఆరోపించారు.కేంద్రం నుంచి నిధులు మంజూరు చేస్తున్నప్పటికి,రాష్ట్రంలో అభివృద్ధి చేయడం లేదని తెలిపారు.కేంద్రం నుంచి జాతీయ రహదారులకు,జల్ జీవన్ మిషన్ పథకం అమలు చేయాడానికి బారీగా నిధులిచ్చామన్నారు.కేసీఆర్ బిడ్డ కవీత అవినీతిలో కూరుకుపోయిందని అన్నారు.దళితుడిని సీఎం చేస్తానని,కేసీఆర్ ఇచ్చిన హామీని ఎందుకు నిలబెట్టుకోలేదో తెలపాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఆధాయాన్ని,వనరులను కేసీఆర్ లూఠీ చేస్తూన్నడని వెల్లడించారు.ఒవైసికి బయపడే,సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచణ దినోత్సవాన్ని జరపడం లేదని విమర్శించారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు,ఉద్యోగభృతి లేదన్నారు.కేజి టూ పీజీ విద్యా అమలు ఏమైంది,డబుల్ బెడ్ రూమ్ ఎందుకు ఇవ్వలేదు,తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కేసీఆర్ ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు.తెలంగాణలో కేసీఆర్ పాలనను ప్రజలు బొంద పెట్టడం ఖాయమని,రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే బిజెపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ అభివృద్ధి కోరుకునే ప్రతీ ఒక్కరు బిజెపితో కలిసి నడవాలని పిలుపునిచ్చారు.బిజెపి చేస్తున్న పాదయాత్రలు రాష్ట్రంలో ప్రతి గడపకు వెళ్లి,ప్రజలకు భరోసా కల్పిస్తున్నాయని స్పష్టం చేశారు.రాబోయే ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తామని అన్నారు.అనంతరం రాష్ట్ర బిజెపి చీఫ్,కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి సంచలన వాఖ్యలు చేశారు.కేసీఆర్‌కు మరోసారి అధికారం ఇస్తే,ఇంకో 5లక్షల కోట్ల అప్పు చేస్తాడని ఆరోపించారు.టిఆర్ఎస్ పార్టీ దుకాణం తెలంగాణలో మూసేసి,కొత్తగా ఢిల్లీలో బిఆర్ఎస్ దుకాణం తెరిచారని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ అంటే బంధిపోట్ల రాష్ట్ర సమితీ అని వాఖ్యనించారు.24 గంటలు ప్రధాని మోడీని తిడుతూ,ఏపీతో కుమ్మకై రాజకీయాలు చేస్తుంది కేసీఆర్ అని విమర్శించారు.బిజెపి చేస్తున్న పాదయాత్రల కారణంగానే 8సంవత్సరాలు






ఫామ్‌హౌజ్‌లో పడుకున్న ముఖ్యమంత్రి బయటికి వచ్చాడని అన్నారు.తెలంగాణ తల్లికి ద్రోహం చేసిన మూర్ఖుడు కేసీఆర్,బిఆర్ఎస్ పేరుతో దేశాన్ని దోచుకొని,దాచుకోవాలని చూస్తున్నాడని ఆరోపించారు. దందాలు, కబ్జాల పేరుతో లక్షల కోట్ల రూపాయిలు దండుకున్నాడని, లిక్కర్, స్యాండ్,గ్రానైట్స్,డ్రగ్స్ ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని దందాలు టిఆర్ఎస్ వాల్లే చేస్తున్నారని విమర్శించారు.కేసీఆర్ పాలనలో ఏ వర్గాలు సంతోషంగా లేవని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇయ్యరు,నోటిఫికేషన్లు లేవు,ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదిన జీతాలు ఇవ్వలేని పరిస్థితులో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు.2018 ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన వాగ్దనాలను నెరవేర్చాడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విఫలమయ్యారని పేర్కొన్నారు.5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర 18 రోజుల పాటు విజయవంతంగా కొనసాగిందని,ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు.మహిషా (బైంసా)లో ప్రారంభమైన ప్రజా సంగ్రామ పాదయాత్ర కరీంనగర్‌లోని బహిరంగ సభతో ముగిసిందని స్పష్టం చేశారు.కరీంనగర్ ప్రజలు,బిజెపి కార్యకర్తల కృషితోనే ఈ స్థానంలో ఉన్నట్లు ఆయన ప్రకటించారు.కరీంనగర్ గడ్డపై ఎంపిగా లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఏ లక్షంతో బిజెపి అదిష్టానం రాష్ట్ర అధ్యక్షుడుని చేసిందో దానికి అనుగుణంగా పని చేస్తున్నానని పేర్కొన్నారు.ఢిల్లీలో బిఆర్ఎస్ కార్యాలయం ఓపెన్ చేసిన వారికి బిజెపి అంటే ఏమిటో రానున్న రోజుల్లో చూపిస్తామని ఆసక్తికర వాఖ్యలు చేశారు.దేశంలో ధర్మం,న్యాయం కోసం బిజెపి ప్రభుత్వం పనిచేస్తూందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రాబోయో రోజుల్లో బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేద ప్రజలందరికి ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించారు.గుంట నక్కలు అంత ఏకమైన కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని,ప్రధానమంత్రి నరేంద్రమోడిని కదల్చలేరని స్పష్టం చేశారు.ఈ బహిరంగ సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,నిజామబాద్ ఎంపి ధర్మపూరి అరవింద్,అదిలాబాద్ ఎంపి సోయం బాపురావు,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు,ఎమ్మెల్యే ఈటల రాజేందర్,మాజీ ఎంపి వివేక్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్,రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీరుద్రమదేవీ,బిజెపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలోనూ గంజాయి గబ్బు

మొదటి పేజీ తరువాయి...

గతంలో జగిత్యాల జిల్లాకు నిర్మల్, ఉట్నూర్, ఖనాపూర్, నిజామాబాద్, అదిలాబాద్, బోదన్ తదితర ప్రాంతాల నుండి ఎక్కువగా గంజాయి సరఫరా అవుతుండేది. పోలీసులు గట్టిగా నిఘా పెట్టడంతో మధ్యలో కొంత వరకు పరఫరా తగ్గింది. కాగా ఈ మధ్య కాలంలో మళ్లి గంజాయి సరఫరా ఎక్కువ కావడంతో పట్టణాలతో పాటు, గ్రామీణ ప్రాంతాలకు వ్యాపించింది.9 వతరగతి పిల్లల నుండి మొదలుకొని ఇంటర్, డిగ్రీ విద్యార్థుల వరకు గంజాయి మత్తుకు బానిసై తూగుతున్నారు. జగిత్యాల పట్టణంలోని ధర్మపురి రోడ్డులోని ఎస్‌కేఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంతం, బైపాస్ రోడ్డు, భీరయ్య గుడి, మిషన్ కౌంపౌండ్, టిఆర్‌నగర్, పెరుకపల్లి, గొల్లపల్లి రోడ్, తాతమ్మగుడి,నర్సింగాపూర్ రోడ్డు, ప్రయివేట్ ఐటిఐ కళాశాల ప్రాంతం, దరూర్‌క్యాంపు, అచ్చుబండ గుడి , లింగంపేట రైల్వే ట్రాక్, ఊరి చివరి ప్రాంతాలు, చెట్ల పొదలు ఉన్న ప్రాంతాలలో ఉదయం మద్యాహ్నం, రాత్రి సమయాల్లో ఎక్కువగా అడ్డాలు వేస్తు గంజాయి సేవిస్తున్నారు. అంతే కాకుండా కొన్ని రోజుల నుండి గ్రామీణ ప్రాంతాలలో కూడ యువత గంజాయి ఎక్కువ సేవిస్తున్నారు. జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్, భీర్‌పూర్, ధర్మపురి, మల్యాల, గొల్లపల్లి,ఇబ్రహింపట్నం, వెల్గటూర్, కథలాపూర్, రాయికల్, కొడిమ్యాల మల్లాపూర్ తో పాటు, లక్ష్మిదేవిపల్లి, రంగాపేట, పెంబట్ల కోనాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత్రి సమయంలో తదితర, గ్రామాలలో ,మండలాల్లో జోరుగా గంజాయి సరఫరా అవుతుండగా యువత బానిసై ఎక్కువగా సేవిస్తున్నారు. యువత గంజాయితో పాటు, మెడికల్ షాపులలో దొరికే వైట్‌నర్, దగ్గు సిరఫ్‌లు తాగుతున్నారు. మొదట విద్యుర్థులకు ఉచితంగా త్రాగించి అలవాటు చేస్తారు. అలవాటు అయిన విద్యార్థులు ఇంట వద్దనుండి డబ్బులు తీసుకోని గంజాయి కొనుక్కొని తనతోపాటు తన మిత్రులకు అలవాటు చేస్తున్నారు.ఒక సారి అలవాడు పడ్డ వ్యక్తి ఆ గంజాయి త్రాగే వరకు తన మనసు తన ఆదీనంలో ఉండదు. దీంతో ఇంట్లో , బయట ఘర్షణలు పడుతుంటారు. ఇంట్లో తన తండ్రి దుబాయి, గల్ఫ్ దేశాలలో ఉండగా ఇంట్లో ఎదో ఒక అబద్దం చెబుతూ డబ్బులు ఇంటి నుండి తీసుకెళ్తూ గంజాయి కొనుగోలు చేస్తూ జల్సాలకు అలవాటు పడుతున్నారు. కొద్ది రోజుల క్రితం జగిత్యాలలోని కరీంనగర్ రోడ్డులో ఒక వ్యక్తిని లిఫ్ట్ అడిగి తన వాహనం పై వెళ్లిధరూర్ క్యాంపులో ద్విచక్ర వాహనం అతనిపై దాడి చేసి డబ్బులు తీసుకోని ద్విచక్రవాహనాన్ని తీసుకెళ్లినాడు,ఇప్పటికి ఆ వాహనం ఆచూకి లభ్యం కాలేదు.లిఫ్ట్ అడిగిన వ్యక్తి మత్తులో ఉన్నట్లు ద్విచక్ర వాహన యజమాని పేర్కొనడం గమనార్హం. అంతే కాకుండా ఉదయం నుండి యువకులు గంజాయి సేవించి ఉండడంతో రోడ్డుపూ వెళ్లుచున్న వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్థించడం, ఘర్షణలకు దిగడం జరుగుతుంది. వారి వారి ఇండ్లలోకి రాత్రి 12, నుండి 2 గంటల మద్య వెళ్లడం జరుగుతుంది. ఇంట్లో మందలిస్తే ఘర్షణలు చేయడం తల్లిదండ్రులపై దాడులు చేయడం, కర్రలతో, రాడ్లతో దాడి చేయడం జరుగుతుంది, అడిగిన కాడికి డబ్బులు ఇవ్వాలి లేదా దాడి చేయడం లేదా ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడం జరుగుతుంది. గంజాయి మత్తుకు బానిసైన యువత వారి భవిష్యత్తు సర్వనాశనము అవుతుందని దీనిపై ఎందుకు గట్టి చర్యలు తీసుకోవడం లేదని అనేక మంది అలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంజాయికి బానిసైన యువకులు జీవితాలు వ్యర్థం అవుతున్నాయని, వారి కుటుంబాలు అస్థవ్యస్తం అవుతున్నాయని, గంజాయి అలవాటు పడ్డ యువకులు కొందరు మృతి చెందగా, కొందరు పిచ్చివాళ్లు అవుతున్నారని వారి వారి కుటుంబాలు దుక్కసాగరంలో మునుగుతున్నాయి. ఇప్పటికైన పోలీసు, సబంధిత అధికారులు ఇతర ప్రాంతాలనుండి జగిత్యాల జిల్లాకు సరఫరా అవుతున్న గంజాయిని అరికట్టాలని, జిల్లాలో విక్రయాలు జరుపుతున్నా వ్యక్తులపై చట్ట ప్రకారం గట్టి చర్యలు తీసుకోని యువతను కాపాడాలని కోరుతున్నారు.

### గంజాయి,మత్తుపదార్థాలు అరికట్టడంలో పోలీసులు విఫలం..

**లింగంపేట శ్రీనివాస్ , బిజెపి నాయకులు**



జగిత్యాల జిల్లాలో విచ్చలవిడిగా గంజాయి ఇతర ప్రాంతాల నుండి అనేకంగా సరఫరా అవుతుంది.గంజాయి విక్రయాలకు తెచ్చిన వారు మొదట విద్యార్థులకు ఉచితంగా అలవాటు చేసి దానికి బానిసైన తర్వాత విద్యార్థుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తూ గంజాయి విక్రయిస్తుంటారు.ఈ మత్తును ఒక్కరికి అంటుపెడుతూ విద్యార్థులను, యువతను భానిసలుగా మార్చుతున్నారు.అంతే కాకుండా విద్యార్థులు మద్యం సేవించడం కళాశాలల వద్ద అడ్డాలు వేయడం అమ్మాయిలను వేదించడం ఎక్కువగా జరుగుతుంది, పోలీసు పెట్రోలింగ్ రాత్రి వేళలో కాకుండా ఉదయం, మద్యాహ్నం, సాయంత్రం వేళలో చేస్తూ ఈ పోకిరి గాల్లపై, గంజాయి సరఫరా చేసే వ్యక్తులపై పోలీసు ఉన్నతాధికారులు దృష్టి పెట్టి,గంజాయి జిల్లాలోకి పరఫరా కాకుండా అరికట్టాలి.

### యువత భవిష్యత్తు అందకారమౌవుతుంది..

**అక్కినపల్లి కాశినాథం**

**టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యధర్శి**



జగిత్యాల జిల్లాలో గంజాయి, డ్రగ్స్ విపరితంగా సరఫరా అవుతుంది, యువత, విద్యార్థులు బానిసై వారి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. సంబందిత శాఖ అధికారులు గట్టి చర్యలు తీసుకొని గంజాయి సరఫరాను అరికట్టి విద్యార్థులు, యువత భవిష్యత్తును కాపాడాలి.

# మన ఊరు-మన బడి పనులు త్వరగా పూర్తి కావాలి

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరి దరి చేరాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి అధికారులను ఆదేశించారు.మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా గురువారం వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ జి.రవి,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ మంద మకరంద్ జిల్లా అధికారులు డిఈఓ వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి రెడ్ క్రాస్ వారి గోల్డ్ మెడల్ ప్రధానం

మొదటి పేజీ తరువాయి...

**గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థ చేస్తున్న సమాజహిత కార్యక్రమాలకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ వారు ప్రకటించిన గోల్డ్‌మెడల్‌ను రాష్ట్ర గవర్నర్ తమిళి సై సింగరేణి డైరెక్టర్ (ఇఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు, చీఫ్ టెక్నికల్ కన్సల్టెంట్ సంజయ్ కుమార్‌లకు బహుకరించారు. గురువారం హైదరాబాద్‌లోని రాజభవన్ దర్బార్ హాల్‌లో జరిగిన రెడ్ క్రాస్ సొసైటీ వారి వార్షిక సమావేశంలో ఈ మెడల్‌ను అందజేశారు. దీనిపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం వారు తమ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా మంచిర్యాల జిల్లా జైపూం వద్ద గల రెడ్‌క్రాస్ సొసైటీ వారి బ్లడ్ బ్యాంక్‌కు అత్యాధునిక అంబులెన్స్‌ను గతేడాది బహుకరించారు. రెడ్ క్రాస్ సొసైటీ వారి సేవలకు తోడ్పాటుగా ఎసి అంబులెన్స్ సమకూర్చిన సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం వారిని విశిష్ట సమాజహిత సేవకు గుర్తింపుగా గురువారం జరిగిన వార్షిక సమావేశంలో గోల్డ్‌మెడన్‌ను ప్రకటించారు. దీనిని స్వీకరించాల్సిందిగా డైరెక్టర్ ఈఅండ్ఎం సత్యనారాయణ రావును, చీఫ్ టెక్నికల్ కన్సల్టెంట్ సంజయ్ కుమార్ సూర్‌లను ఆహ్వానించారు.

**సింగరేణి సేవలకు గుర్తింపు...:** ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ గతంలో కూడా మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద రెడ్ క్రాస్ సొసైటీ వారికి అవసరమైన బ్లడ్ స్టోరేజీ, ఎనాలసిస్ యంత్రాలను, కంప్యూటర్లను కూడా సమకూర్చిందని, ఈ సేవలకు గుర్తింపుగా సింగరేణి సంస్థకు 2018 సేవ అవార్డులను ప్రకటించామని, అప్పటి రాష్ట్ర గవర్నర్ శ్రీ నరసింహన్ ఈ అవార్డును సంస్థ చైర్మన్ ఎన్.శ్రీధర్‌కు బహుకరించారని పేర్కొన్నారు. అలాగే శ్రీరాంపూర్ ఏరియాలోని ఎంవిటిసిలో ప్రతి నెల రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నందుకు ప్రోత్సాహకంగా ఇటీవల మరొక విశిష్ట సేవ అవార్డు కూడా సంజీవ రెడ్డికి రాష్ట్ర గవర్నర్ ద్వారా బహుకరించామని వివరించారు. కాగా సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం రెడ్ క్రాస్ సొసైటీ వారి సేవలకు తోడ్పాటుగా అంబులెన్స్ బహుకరించడం అభినందనీయమని, ఈ సేవలకు గుర్తింపుగా గోల్డ్ మెడల్‌ను రాష్ట్ర గవర్నర్ ద్వారా అందజేశామని పేర్కొన్నారు.

# చివరి రోజు భారీగా నామినేషన్‌లు

మొదటి పేజీ తరువాయి...

గురువారం మొత్తం 93 నామినేషన్‌లను ఎన్నికల అధికారికి పోటీ చేస్తున్న అభ్యర్థులు అందజేశారు. గత మూడు రోజులుగా మొత్తం 15 డైరెక్టర్ స్థానాలకు గాను 155 నామినేషన్‌లను దాఖలు చేశారు. సిరిసిల్ల టౌన్ 1 స్థానానికి దిడ్డి రమాదేవి శ్రీనివాస్, బండారి సంధ్య, పాతురి అఖిల, వంగ సంగీత, జలగం అర్చన, ఉల్చ రోజా, సిరిసిల్ల టౌన్ 2 స్థానానికి గుంటుక మహేష్, కూరపాటి శ్రీదర్, నీలం గురువయ్య వెంగళ అశోక్, అవదూత మణెమ్మ, ఇల్లంతకుంటకు మహమ్మద్ జమాల్, సింగరి శ్రీనివాస్, పోతరాజు పర్శరాంలు, ఎల్లారెడ్డిపేటకు గుండారి వెంకటరెడ్డి, వరుస కృష్ణహరి, బండారపు లక్ష్మారెడ్డి, ముస్తాబాద్ స్థానానికి జక్కుల యాదగిరి, మెర్గు హనుమంత్ గౌడ్, రుద్రంగి స్థానానికి గణేష్ పడాల, మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, గంభీరావుపేట స్థానానికి జె నారాయణ రావు, దమ్ము శ్రీనివాస్, మల్యాల రాజవీరయ్య, అంబటి ఎల్లయ్య, వేములవాడ టౌన్ 1 స్థానానికి అల్లాడి నళిని, కోయినేని పద్మ, నామాల ఉమ, కోనరావుపేట స్థానానికి గున్నాల లక్ష్మన్, జింక శ్రీనివాస్, వేములవాడ రూరల్ స్థానానికి ఆకుల దేవరాజ్, వేములవాడ టౌన్ 2 స్థానానికి రేగులపాటి చరణ్‌రావు, పిల్లి కనుకయ్య, వకూల భరణం శ్రీనివాస్, వీర్నపల్లి స్థానానికి గుగులోత్ హరిలాల్, మాలోత్ ప్రకాశ్, ఆకుల గంగారం, లకృతి మలోత్, బూక్య సంతోష్, తంగళపల్లి స్థానానికి శాగ యాదగిరి, చందుర్తి స్థానానికి లింగంపల్లి బాబుతో పాటు తదితరులు నామినేషన్‌లను ఎన్నికల అధికారి మమతకు అందజేశారు. నామినేషన్‌లు స్వీకరణ మొదటి రోజు 14, రెండవ రోజు 48, చివరి రోజున 93 నామినేషన్‌లు వచ్చాయి. ఈ నెల 16న నామినేషన్‌ల పరిశీలన 17న నామినేషన్‌ల ఉపసంహరణ, బరిలో ఉన్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ఉంటుంది. బిఆర్ఎస్ అభ్యర్థులు దిడ్డి రమాదేవి తదితరులు నాయకులతో ర్యాలీగా వచ్చి నామినేషన్‌లు దాఖలు చేశారు. నామినేషన్‌ల చివరి రోజు కావడంతో సెస్ ప్రాంతం జనాలతో సందడిగా కనిపించింది.



## బిఆర్ఎస్‌తో దేశానికి నూతన శకం

### - ఎంపిపి చిలుక రవీందర్



చొప్పదండి ప్రభాతవార్త: భారత రాష్ట్ర సమితి ఆవిర్భావంతో దేశానికి నూతన శకంప్రారంభమైందని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దేశ దిశ, ధశనుమార్చేందుకు కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ఆవిర్భావం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రజలు ఆశలు ఆకాంక్షలు నేరవేర్చి వారి ఆత్మాభిమానం చాటిన పోరాట యోదుడు కెసిఆర్ నాయకత్వం ప్రస్తుతం పరిస్థితులలో దేశానికి అవసర మన్నారు. ఒక వర్గాన్నే అందలం ఎక్కించే పార్టీ ఒకవైపు మరోవైపు మత రాజకీయాలు చేసే పార్టీలు దేశాన్ని పాలించాయని రెండు జాతీయ పార్టీల విధానాలకు కాలం చెల్లిందని అన్నారు. తెలంగాణ మెడల్ అభివృద్ది దేశానికి శ్రీరామ రక్ష అన్నారు. అభివృద్ధి సంక్షేమం మిళజతమై ప్రగతికాముక అభివృద్ది విధానాలతో దేశంలోని ప్రతి పౌరుడు ఆనందంగా జీవించటమే కాకుండా ప్రపంచ మానవాభివృద్దికి సూచిక కంటే ఎంతో ఎత్తున ఉంచటమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఎంతోమంది జాతీయ పార్టీలు పెట్టారని పెద్దగా ఎవరు విజయం సాధించిందిలేదని విమర్శలు చేసేవారు ఒక్కసారి గమనించాలని అసాధ్యం అనుకున్నదానిని సుసాధ్యం చేసిన కెసిఆర్ ఈ బిఆర్ఎస్‌కు నాయకత్వం వహిస్తున్నాడని అన్నారు. దేశ ప్రజలు సుభిక్షంగా సంతోషంగా ఉండాలని రాజు శ్యామల యాగంతో దేశ రాజధానిలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించడం సంతోషక రమన్నారు. మనతోనే స్వాతంత్రం సాధించిన దేశాలు 30 ట్రిలియన్ బడ్జెట్‌తో దూసుకుపోతుంటే డైబ్బై ఏళ్ల పాలకుల అసమర్ద పాలనవిధానలతో మన దేశం బడ్జెట్ 3 ట్రిలియన్‌ల వద్దె ఉందని అన్నారు.

## ప్రతిపక్ష పార్టీల అబద్దపు మాటలు నమ్మొద్దు

### సమస్యలు ఉంటే నేరుగా సంప్రించండి

### చొదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్

ప్రభాతవార్త,గంగాధర... ప్రతిపక్ష పార్టీల అబద్దాల మాటలు నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం మధురానగర్ చౌరస్తా నుండి హన్‌మాన్ దేవాలయం వరకు కొనసాగుతున్న రెండవ వరుస రోడ్డు పనులు గురువారం పరిశీలించి మాట్లాడారు. గంగాధర రైల్వే బ్రిడి వద్ద రోడ్డు ఇబ్బందిగా మారడంతో ముఖ్యమంత్రితో తాను స్వయంగా మాట్లాడి రెండు రోడ్డుపనులు కలువుకొని 2.33 లక్షలు మంజూరు చేయించానని అన్నారు. అవగాహన లేని వ్యక్తులు బిజేపి ఎంపి బండి సంజయ్ నిధులు మంజూరు చేయించాడని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. అబద్దపు మాటలు నమ్మ వద్దని అన్నారు.త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు సుంకె అనిల్,పెంచాల చందూ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి



జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త : విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జనగాం రాజిరెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి విద్యార్థులపై అవలంబిస్తున్న నిరంకుశ ధోరణి అణచివేత చర్య ఆ రోజుల్లో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ విద్యార్థుల బలిదానాలతో సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ కోసం మళ్లీ రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని,దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఐక్యంగా పోరుయాత్ర చేయాల్సిన సందర్భం ఏర్పడిన తరుణంలో భరోసా కల్పిస్తుందని బిసి సంక్షేమ సంఘం బిసి విద్యార్థుల ఉన్నత చదువులకు తెలంగాణ సర్కార్ భరోసా కల్పిస్తుందని ఎంతో ఆశతో ఉంటే బిసి విద్యార్థులపై కక్ష కట్టి అవలంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యా సంవత్సరం కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని ఎన్నో పోరాటాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జనగాం రాజిరెడ్డి,రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఒరుగంటి భార్గవ్,జిల్లా ఉపాధ్యాక్షులు గుగ్గిళ్ల సత్యనా రాయణ,గడప చంద్రశేఖర్,బాలి వరుణ్ కుమార్,గాలిపల్లి గంగాప్రసాద్,రామగిరి రమేష్,బోరిగల దేవయ్య,కాళ్ల రాజయ్య, పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల పద్మనాయక కళ్యాణ మండపంలో వెలమ సంక్షేమ మండలి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని నూతన



కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

## ప్రజా సంగ్రాయ యాత్ర ముగింపు సభలో పాల్గొన్న బిజెపి నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రాయ యాత్ర ముగింపు సందర్భంగా చేపట్టిన సభలో ముత్తారం బిజెపి నాయకులు పాల్గొన్నారు. మండలానికి చెందిన బిజెపి నాయకులు కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు అమ్ము శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ వెంకట్రాజం, మండల ఉపాధ్యక్షులు దేవనూరు కొంరయ్య, నాయకులు బిరుదు గట్టయ్య సభలో పాల్గొన్నారు.

## కె.సి.ఆర్. కు శుభాకాంక్షలు తెలిపిన ఎం.పి.పి.

కొడిమ్యాల ప్రభాత వార్త: బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా కొడిమ్యాల ఎంపిపి స్వర్ణలత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ను కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఇండియా గేట్ వద్ద జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త. ముత్తారం మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సింగల్ విండో డైరెక్టర్ నాగినేని జగదీశ్వర్ రావు గురువారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండల కేంద్రానికి చెందిన మంకు శంకర్, ముదురుకోళ్ల తిరుపతి మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

## నేరాలు-దారుణాలు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త : జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మహబూబ్



కొడుకు సలీం వివాహ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి,గ్రామానికి చెందిన చింతల రాజనర్సు అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా,గ్రామానికి చెందిన గర్వందుల రాము ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట ఆత్మ చైర్మన్ రాజిరెడ్డి ,గ్రామశాఖ అధ్యక్షులు సత్తిరెడ్డి,జనార్ధన్, చంద్రారెడ్డి,రాజేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త : జగిత్యాల రూరల్ మండల లక్ష్మీపూర్ గ్రామ టిఆర్ఎస్ నాయకులు



గర్వందుల నగేష్‌గౌడ్ తండ్రి గర్వందుల గంగన్న జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

## ఎస్సారెస్పీ ఆయకట్టుకు నీరు విడుదల చేయాలి

### ఎస్సారెస్పీ సీఈ సుధాకర్‌కు

### ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వినతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఎస్సా రెస్పీ ఆయకట్టు రైతులు సాగుకోసం నీరు విడుదల చేయాలని ఎస్సా రెస్పీ సీఈ సుధాకర్‌రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఫోన్‌లో కోరారు.జగిత్యాల జిల్లా ఆయకట్టు రైతులు ఇప్పటికే వరి నార్లు పోసుకున్నారని,నీటికోసం ఎదురుచూస్తున్నారు.తక్షణమే ఎస్సా రెస్పీ కాలువకు నీరు విడుదల చేయాలని,రైతులు కోరుతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సీఈకి వివరించారు.



## ప్రభుత్వ వైద్యశాలలోనే మెరుగైన వైద్యం

### -సిబిపిసెల్ కౌంటర్ ప్రారంభించిన ఎంపీపీ సంపత్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

ప్రభుత్వ వైద్యశాలలోనే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారని కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్‌యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబిపి సెల్ కౌంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబిపి సెల్ కౌంటర్ మిషన్ ద్వారా రక్త కణాల శాతం,హిమోగ్లోబిన్ శాతం,ఎర్ర రక్త కణాలు,తదితర పరీక్షలు కోసం ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు సిబిపి సెల్ కౌంటర్ లేకపోవడంతో పట్టణాలకు వెళ్లి పరీక్షలు చేయించుకోవలసి వస్తుందని ఎమ్మెల్యే దాసరి దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే మంత్రి హరీష్‌రావుతో మాట్లాడి సిబిపి సెల్ కౌంటర్ మిషన్ ఇప్పించారు. ఆరోగ్య భద్రతపై ఎప్పటికి ఆలోచిస్తూ మెరుగైన వసతులు కల్పించడానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదావకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆడేపు శ్రీదేవి రాజు,వైసిపి జూకంటి శిరీష అనిల్,సర్పంచ్ గోనె శ్యాం,బుర్ర మంగ సదానందం, వైద్యులు ప్రవీణ్,శ్రీనివాస్,సిబ్బంది,నాయకులు పాల్గొన్నారు.



## హమాలీ కార్మికులకు టీ షర్ట్స్ పంపిణీ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని హమాలీ సంఘం నాయకులు జలిగం మొండయ్య,కొలగాని రాజయ్య కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యాక్షులు,జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ హమాలీ సంఘం కార్మికులకు టీషర్ట్స్ అందించవలసిందిగా కోరగా వారి కోరక మేరకు కేసీఆర్ సేవాదళం తరపున టీ షర్టులను కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి చాతాల కాంతయ్య ద్వారా వారికి అందజేయడం జరిగింది.హమాలీ సంఘం అధ్యక్షులు అడిగిన వెంటనే స్పందించి వారి కోరిక మేరకు టీషర్ట్లు అందించినందుకు హమాలీ సంఘం అధ్యక్షులు, హమాలీ సంఘం కార్మికులు బొద్దుల లక్ష్మణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవా దళం జూలపల్లి మండల కార్యదర్శి అమరగాని శ్రీనివాస్,ఎలిగేడు మండల కార్యదర్శి రాయనవేని శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ జూలపల్లి మండల యూత్ అధ్యక్షులు జెట్టి సతీష్,కేసీఆర్ సేవాదళం నాయకులు బొద్దుల సాయినాథ్,తాండ్ర అర్జున్,పల్లపు రాజు,తాండ్ర సదయ్య, తూండ్ల కిరణ్,గశికంటి సంపత్,హమాలీ సంఘం నాయకులు,గ్రామ రైతులు,పాల్గొన్నారు.



## జిల్లా అధ్యక్షుడిని సత్కరించిన మండల కాంగ్రెస్ నాయకులు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి నియమితులైన



మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను గురువారం హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. డాక్టర్ కవ్వంపల్లి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత ముందుకు వెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధి కోసం చేసే ప్రతీ పనిలో తాము అండగా ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ, గూడెపు ఓదెలు, కళ్ళెం తిరుపతిరెడ్డి, అరెల్లి రమేష్, మంకు ఐలయ్య పాల్గొన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు తరలిన నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తలపెట్టిన ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు రామగుండం నియోజక వర్గంలోని వివిధ మండలాల నుంచి బిజెపి శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. తరలివెళ్లిన వారిలో బిజెపి నాయకులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్, బిజెపి మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బిజెపి కార్యకర్తలు తదితరులున్నారు.



## సింగరేణి నిధులతో రోడ్డు విస్తరణ, అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ప్రత్యేక నిధులతో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి 5వ ఇంక్లయిన్ చౌరస్తా వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ, అంతర్గత రోడ్ల నిర్మాణానికి గురువారం భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరుకంటి చ ందర్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేపట్టి ప్రారంభించారు. రూ.6.20 కోట్ల ప్రత్యేక నిధులతో ఈ పనులను ప్రారంభించడం జరిగిందని జిఎం కల్వల నారాయణ తెలిపారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, సిఎంఓఐఎ ప్రతినిధి డేవిడ్, ఎస్ఓటూ జిఎం రాంమోహన్, కార్పొరేటర్లు అడ్డాల గట్టయ్య, తేజశ్విని ప్రకాష్, బొడ్డు రవీందర్, దొంత శ్రీనివాస్, మెతుకు శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, జెవి రాజు, రామస్వామి, అధికారులు లక్ష్మినారాయణ, నవీన్, రామక్రిష్ణ, సైదులు, ప్రభాకర్, ఆంజనేయులు, వసంత్ కుమార్, సలీం బేగ్, బంగారు సారంగపాణి తదితరులున్నారు.

అదేవిధంగా రామగుండం కార్పొరేషన్ 42వ డివిజన్‌లో 30లక్షల రూపాయల పట్టణ ప్రగతి నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి, 27వ డివిజన్‌లో 5లక్షల రూపాయల వ్యయంతో దోభిఘాట్ అభివృద్ధికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమాల్లో మేయర్, డిప్యూటీ మేయర్‌తోపాటు కార్పొరేటర్లు బాలరాజ్‌కుమార్, కలువ శిరీష సంజీవ్, నాయకులు మెతుకు దేవరాజ్, పిల్లి రమేష్, కర్రీ ఓదెలు, దేవీరాజు, మోహిద్ సన్నీ, తిరుపతి తదితరులున్నారు.







## దోమల అరికట్టేందుకు ఫాగింగ్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మోహన్‌రావుపేట గ్రామ పంచాయతీ సిబ్బంది



గ్రామంలో ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పలు వీధుల గుండా ఫాగింగ్ మిషన్ సహాయంతో దోమల అరికట్టేందుకు ఫాగింగ్ చేశామన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్,అశోక్ పాల్గొన్నారు.

## పేద ఆడబిడ్డ పెళ్లికి అండగా ఏగోలపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్టు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలో నివాసముంటున్న పేద కుటుంబానికి చెందిన మేడి రాజేశ్వరి,రాయమల్లు గౌడ్‌ల మనువరాలు



వివాహానికి ఏగోలపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్యగౌడ్ బియ్యం,పెళ్లి కూతురు సోనికి పెళ్లి చీర అందివ్వడం జరిగింది.ట్రస్టు అధ్యక్షుడు సదయ్యగౌడ్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాల నుండి పెద్దపల్లి నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు పలు సేవకార్యక్రమాలు చేస్తున్న అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బాలసాని సదయ్యగౌడ్,మేడి అశోక్‌గౌడ్,పెరమాండ్ల కనకయ్యగౌడ్,మేడి శ్రీనివాస్, సతీష్‌గౌడ్, ఎల్లస్వామిగౌడ్,సదానందంగౌడ్,శ్రీనివాస్‌గౌడ్,తాలపెల్లి శ్రీనివాస్‌గౌడ్ ,మడ్డి రాజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తె మట్టెల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన నిరుపేద యువతీ కందుల సంకీర్తన వివాహానికి మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు గురువారం పూస్తు మట్టెలతో పాటు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్,ఎంపీటీసీ రావి సదానందం, నాయకులు గాజనవేనా సదయ్య,మాదాసు సతీష్,గరిగంటి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఓరుగంటి ఆనంద్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ఢిల్లీలో తెలంగాణ సిఎం, బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కేసీఆర్ ను తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ మర్యాద పూర్వకంగా కలిసి బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



జగిత్యాల వార్త

## సిడబ్ల్యూఎస్ఎన్ శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సిసిఎల్ మంజూరు చేయాలి

**జగిత్యాల,ప్రభాతవార్త :**

సిడబ్ల్యూఎస్ఎన్ శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సిసిఎల్ మంజూరు చేయాలని జిల్లా విద్యాధికారికి ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు నునావత్ రాజు విజ్ఞప్తి చేశారు.దసరా సెలవుల్లో ఉపాధ్యాయులు తేది 2022 సెప్టెంబర్ 26 నుండి 30 తారీఖు వరకు 5 రోజులు చిల్డ్రన్ విత్ సెష్పల్ నీడ్స్,ప్రత్యేక అవసరాల గల పిల్లల గురించి ఆన్లైన్ క్లాస్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు 5 రోజులు సిసిఎల్ మంజూరు చేయాలని ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి నీలేటి ఎల్లయ్య జగిత్యాల జిల్లా విధ్యాధికారిని కోరడమైంది.

## రామగుండం పోలీస్ కమీషనర్‌ను సన్మానించిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డిని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ గురువారం పోలీస్ కమీషనరేట్ హెడ్



క్వార్టర్స్‌లోని సిపి ఛాంబర్‌లో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కమీషనర్‌గా ఎస్.చంద్రశేఖర్ రెడ్డి వచ్చిన తరువాత రామగుండం కమీషనరేట్‌లో లా అండ్ ఆర్డర్ విజయవంతంగా మెయింటెన్ అవుతుందని, నేరాలు జరగకుండా పూర్తిగా అదుపులో ఉంచారని, డ్రగ్స్‌ను కట్టడి చేసి బానిసగా మారిన ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారని, సైబర్ క్రైమ్‌ను పూర్తిగా కట్టడి చేశారని అన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ టైసన్ శ్రీను, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్డెపల్లి దాస్, సెంట్రల్ కమిటీ నాయకులు మనోహర్‌తోపాటు దుబాసి వెంకటస్వామి తదితరులున్నారు.

## కలుపు మొక్కలను తొలగించిన ఎన్‌ఎస్‌ఎస్ వాలింటర్లు

**చొప్పదండి ప్రభాతవార్త:**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆద్వర్యంలో కళాశాల ఆవరణలో ఉన్న కలుపు మొక్కలను చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి సబితారాణి ఆద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా కళాశాల ప్రిన్సిపాల్ శరత్‌బాబు కార్యక్రమాన్ని ప్రారంబోత్సవం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక సేవా దృక్పతంతో ఉంటే సమాజంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు.ప్రతి విద్యార్థి సేవాబావాన్ని తప్పకుండా అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోదన, బోదనేతర సిబ్బంది పాల్గోన్నారు.




## మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ జన్మదిన వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు కృష్ణారావుల సూచనల మేరకు ప్రచార కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ జన్మదిన వేడుకలను పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్‌డే కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ మేరకు పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజంలు మాట్లాడుతూ మధుయాష్కీగౌడ్ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుతున్నామన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు



ఎఆర్.అక్బర్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి, కేక్‌కట్ అన్నదానం, బ్లడ్ డోనేషన్ క్యాంపు నిర్వహించారు. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్‌గౌడ్ ఆధ్వర యంలోనిర్వహించి, ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నయీం, సత్యం, శంకర్‌గౌడ్, అమరేందర్, రజియద్దీన్, ఫక్రోద్దీన్, అయూబ్, రఘు, రంజిత్, ఆదిల్, అజీమ్, తిరుపతి, రాము, గంగాధర్, కృష్ణ, హాఫీజ్,



సుధీర్, షాకీర్, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, జనీల్, రిహాన్, నజ్జు, వెంకటేష్, అయూబ్, సత్యనారాయణ, అబ్బు, బారీ, బాజన్న, నర్సయ్య, సత్యనారాయణ, నజ్జుబాయ్, రాజం, శ్రావణ్, నసీర్ పాల్గొన్నారు.

## జాతి ఏకం చేసిన మహోన్నతుడు పటేల్

**కరీంనగర్, ప్రభాతవార్త**

మండలంలోని సిరికొండ గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని, భారతరత్న, ఉక్కు మనిషి, స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ వల్లాబాయ్ పటేల్ 72వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని, నిజాం మెడలు వంచి హైదరాబాద్ సంస్థానంకు విమోచనం గావించారని, 565 సంస్థానాలను అఖండ భారతవానిలో చేర్చారన్నారు. బలమైన, సంపన్న భారతదేవానికి పునాది వేసి యోధుడని, ఆయన మార్గం దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమతాన్ని ఎప్పుడు స్ఫూర్తినిస్తుందన్నారు. యువత వారిని స్ఫూర్తిగా తీసుకుని పటేల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలి శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీధర్, శ్రీనివాస్, రాందాస్, రాజశేఖర్, శ్రీధర్, రాజశేఖర్, సాయికుమార్, వంశీ,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ సభకు తరలిన కోరుట్ల నాయకులు

**కోరుట్ల, ప్రభాతవార్త**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపి.నడ్డా అధ్యక్షతన నిర్వహించిన భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు తరలివెళ్లారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాడవేని నరేష్, పెండెం గణేష్, అలేఖ్యమురళి, దాసరి సునీతరాజశేఖర్, జిల్లా నాయకులు సుధవేని మహేష్, నాయకులు సాడిగె మహేష్, గోనెల రాజశేఖర్, కముఠం శ్రీనివాస్, సాయి, సంతోష్, అశోక్, మహేష్‌లతో పాటూ బీజేపీ, ఏబీవీపీ, బీజేవైయం కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి పోటీలకు గురుకుల విద్యార్థుల ఎంపిక

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన హరినందన్, రాజ్‌కుమార్, సృజన్ అనే ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రాస ఎంట్రీ పరుగుల పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు అజయ్, ప్రణయ్‌లు తెలిపార. ఈ నెల 14న వెంపేట్‌లో జరిగిన అండర్ 16, 18, 20విభాగాల్లో జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పరుగు పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులు ఈ నెల 18న నుండి మహబూబాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అజయ్, ప్రణయ్, ప్రిని స్పాల్ బండి బాబు, వైస్ ప్రిన్సిపాల్ అంకం సురేష్, పాఠశాల సిబ్బంది



## బండి సంజయ్ పాదయాత్ర ఎవరికోసం...?

### - టిఆర్ఎస్ నాయకులు భక్తు విజయ్‌కుమార్

**చొప్పదండి ప్రభాతవార్త:**

బిజేపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్‌కుమార్ నిర్వహిస్తున్న పాదయాత్ర ఎవరికోసమని టిఆర్ఎస్ నాయకులు భక్తు విజయ్‌కుమార్ ప్రశ్నించారు. ప్రజా సంగ్రామం యాత్రతో బండి సంజయ్ సాదించేది ఏముందని అన్నారు. అయన చేపడుతున్న పాదయాత్ర ప్రచారానికి తప్ప సమస్యల పరిష్కారానికి పనికిరాదని అన్నారు. పార్లమెంట్ సభ్యులుగా గెలిచి నాలుగేండ్లు గడిచిన నియోజక వర్గానికి చేసిందేమి లేదని అన్నారు. నియోజక వర్గానికి నిధులను మంజూరు చేసి ప్రజా సంగ్రామయాత్ర చెపట్టాలని అన్నారు.





మెటుపల్లి వార్త

## పద్మశాలి ఉద్యోగ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా దత్తాద్రి

పెద్దపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పెద్దపల్లి ఐటిఐ కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ తాటిపాముల దత్తాద్రి గురువారం ఎన్నికయ్యారు. వివరాలల్లోకి వేళ్ళితే రాష్ట్ర పద్మశాలి సంఘం హైదరాబాద్‌లోని సుందరయ్య విజన కేంద్రంలో సంఘం ఎన్నికల అధికారి కొండ యాదిగిరి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా తాటిపాముల దత్తాద్రి (పెద్దపల్లి ఐటిఐ కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్)గా పని చేస్తున్నా ఈయన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ పద్మశాలి ఉద్యోగ సంఘం సంక్షేమంకు, రాష్ట్ర నాయకుల ఆదేశాలతో నిరంతరంగా పనిచేస్తానని అన్నారు. అదే విధంగా తన ఎన్నికకు సహాకారం అందించిన పద్మశాలి ఉద్యోగ సంఘం వారందరికి ప్రత్యేక కృజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఈయన సొంత గ్రామం పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బీసీ కాలనీ (జీడి నగర్) ఈయన ఎన్నికవ్వడం పట్ల గ్రామంలో సంఘం నాయకులు, జిల్లా అధ్యక్షులు తుమ్మ మధుసూదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక సారయ్యలు ఆయనకు శూభాక్షాంలు తెలిపారు.



## స్విమ్మింగ్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి ఎంపిక

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:

కేరళలోని త్రివేంద్రంలో నిర్వహించే స్విమ్మింగ్ పోటీలకు,అల్ఫోర్స్ విద్యార్థి శ్రీవర్ ఎంపికైనట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు.గురువారం నగరంలోని వావిలాలపల్లి అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్‌జెన్ నెక్ట్స్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభకు,ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడారంగంతో కలిగే లాభాలను దృష్టిలో పెట్టుకొని ,విద్యార్థులకు నైపుణ్యత కలిగిన శిక్షకుల ద్వారా,శిక్షణ ఇప్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఇటీవల హైదరాబాద్ లోని జీహెచ్ఎంసీ మైదానంలోనీ స్విమ్మింగ్ ఫూల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ,10వ తరగతి చదువుతున్న శ్రీకర్ అత్యుత్తమ ప్రతిభను కనపరచి,దక్షిణ ప్రాంతం త్రివేంద్రంలో నిర్వహించే పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం విద్యార్థికి పుష్ప గుచ్ఛం అందించి,ఆయన అభినందించారు.మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ పాఠశాల ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## పోలీస్ జాబ్స్ మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించిన అల్ఫోర్స్ విద్యార్థినీలు

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:

పోలీస్/ఎక్సైజ్ కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షకు,కరీంనగర్‌లోని అల్ఫోర్స్ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినీలు అర్హత సాధించినట్లు కళాశాల చైర్మన్ వి.రవీందర్ రెడ్డి తెలిపారు.పోలీస్/ఎక్సైజ్ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షతో పాటు ఫిజికల్ టెస్టుల్లో ఉత్తీర్ణత సాధించి,మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించిన 15 మంది విద్యార్థినీలను,గురువారం అల్ఫోర్స్ కళాశాలలో ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల లోను విద్యార్థినీలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని అన్నారు.కళాశాలలో విద్యాతో పాటు కాంపీటీటివ్ పరీక్షలు,నైపుణ్య శిక్షణ,వ్యాయామ కార్యక్రమాలను అందిస్తున్న స్పోర్స్ క్లబ్ చేయూతతో విద్యార్థినీలు విజయాన్ని సాధిస్తున్నారని అన్నారు.మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించిన వారికి కళాశాలలో ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి,పీడి రజీత,ఉపాధ్యాయులు,విద్యార్థినీలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు పారమిత విద్యార్థిని ఎంపిక

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు పారమిత పాఠశాల విద్యార్థిని వంశీక



ఎంపికైనట్లు చైర్మన్ ప్రసాద్‌రావు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు.ఈ నెల 16 నుంచి 19 వరకు మంచిర్యాలలో జరిగే,32వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్(అండర్ 16) కబడ్డీ ఛాంపీయన్ షిప్ పోటీలకు నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని వంశీక ఎంపికైనట్లు వెల్లడించారు.రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థినినీ,పాఠశాల డైరెక్టర్స్ అనుకర్ రావు,ప్రసూన,ప్రసాద్,వినోద్ రావు,ఉపాధ్యాయులు అభినందించారు.

## ఐఐటి విద్యలో అచీవర్స్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:

జాతీయ స్థాయి ఐఐటి విద్యలో,అచీవర్స్ యాక్టివ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచినటువ్ల పాఠశాల డైరెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు



తెలిపారు.గురువారం నగరంలోని కోతిరాంపూర్‌లో ఉన్న అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో,జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ఐఐటి విద్యను లీడ్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో అందిస్తున్నట్లు వెల్లడించారు.అందులో బాగంగా ఈ నెల 7,8,9 తేదిలలో జాతీయ స్థాయిలో జరిగిన పరీక్షల్లో సైన్స్ విభాగంలో నీరవ్ (6వ తరగతి),నక్షత్ర (8వ తరగతి),మ్యాథ్స్ విభాగంలో మేఘన,ప్రదీప్తి (8వ తరగతి) విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు పేర్కొన్నారు.విద్యార్థులను అభినందించి,మెడల్స్,జ్ఞాపికలను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పల్లవి,లీడ్ ఫౌండేషన్ ప్రతినిధి మనోజ్ రాయ్,పాఠశాల సిబ్బంధి,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## క్రీడాకారున్ని సన్మానించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:

జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని జమ్మూ విశ్వ విద్యాలయంలో ఈ నెల 20 నుండి 23 వరకు జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటి ఫెన్సింగ్



చాంపియన్ షిప్‌టోర్నమెంట్‌కి చొప్పదండి మండల చాకుంట గ్రామానికి చెందిన పురం విష్ణువర్ధన్ కరీంనగర్ జిల్లా శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇసిఇ బ్రాంచ్‌లో ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఈ నెల 8న హైద్రాబాద్ కోటిలోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొని ప్రతిభ కనబర్చి ఆల్ ఇండియా యూనివర్సిటి ఫెన్సింగ్ చాంపియన్ షిప్‌టోర్నమెంట్‌కి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బూర్గుపల్లి క్యాంపు కార్యాలయంలో విష్ణువర్ధన్‌ను అభినందించారు. క్రీడాకారులను తెలంగాణ రాష్ట్రం ప్రోత్సహిస్తుందని అన్నారు.

## చొప్పదండిలో సిద్దార్థ విద్యా సంస్థ ప్రారంభం

### - విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలో త్వరలో సిద్దార్థ విద్యా సంస్థను ప్రారంభిస్తున్నామని కరీంనగర్ నగరంలోని సిద్దార్థ విద్యాసంస్థల అదినేత దాసరి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. చొప్పదండి పటణంతోపాటు గ్రామీణ ప్రాంత విద్యార్థులు సుదుర ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసిస్తున్నారని వారికి చొపదండిలోనే నాణ్యమైన విలు వలతో కూడిన విద్యను అందించాలనే సంకల్పంతో చొప్పదండి పట్టణంలో సిదార్థ విద్యా సంస్థను 2023-24 విద్యా సంవత్సరానికి గాను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంత విద్యార్థులు కరీంనగర్ ఇతర ప్రాంతాలకు బస్సులలో వెళ్లడంతో సుమారు ఉదయం రెండుగంటలు, సాయంత్రం రెండుగంటలసమయం ప్రయాణానికే అవు తుందని దీనివల్ల విద్యార్థులు శారీరకంగా మానసికంగా అలసట చెందే అవ కాశం ఉందని అన్నారు. కార్పోరేట్‌కు దీటుగా చొప్పదండి పట్టణంలోని విద్య ను అందిస్తామని తెలిపారు. సిబిఎస్ఇ సంస్థను ప్రారంభిస్తామని అన్నారు.



## పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి- దొంత సురేందర్

చొప్పదండి ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ పేరును నూతన పార్లమెంట్ భవనానికి పెట్టాలని మాల మహానాడు నాయకులు దొంత సురేందర్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచంలోనే ప్రశంసలు అందుకున్నదని సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ది తో వ్యవహరించి నూతనంగా నిర్మించే పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలనిడిమాండ్ చేశారు. త్వరలో ప్రధానమంత్రికి పోస్టుకార్డు యుద్ధం చెపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పంగ నాగేష్, సంబోజి రాజేష్, కుక్కల రాజయ్య, సంబోజి రవీందర్, కల్లెం నవీన్‌కుమార్, పాల్గోన్నారు.



# ఉద్యమకారులకు బిజెపి పార్టీలోనే గుర్తింపు

**- తెలంగాణలో కాషాయజెండా ఎగురటం ఖాయం**

**- బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారులకు బిఆర్ఎస్ పార్టీలో స్థానం లేదని వారందరికి బారతీయ జనతాపార్ట్ట అక్కున చేర్చుకుంటుందని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి అన్నారు. గురువారం సునిల్‌రెడ్డి ఆధ్వర య్యంలో మంథని నియోజకవర్గంలోని పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉద్యమకారులు కరీంనగర్‌లో రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా సునిల్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారు విసుగుచెంది బిజెపిలోకి చేరుతున్నారని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావటం ఖాయమన్నారు. బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి చేరిన బండం వసంతరెడ్డి, నాగుల తిరుపతిరెడ్డి, దోమల నర్సయ్య, ఖమ్మంపల్లి సంజీవ్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం తాము ఎన్నో పోరాటాలు చేసి కేసులు పెట్టించుకుని జైలు కు వెళ్లామని అలాంటి వారిని బిఆర్ఎస్ పార్టీ విస్మరించిందన్నారు. దొంగలను భూకబ్జాదారులను పార్టీలో చేర్చుకుని వారికి పదవులు ఇస్తుందన్నారు. తామంతా బిజెపి రాష్ట్ర నాయకుడు సునిల్‌రెడ్డి నాయకత్వంలో పనిచేయటానికి ముందుకు వచ్చామని వచ్చే ఎన్నికల్లో మంథనిలో బిజెపి జెండా ఎగిరే విధంగా తాము కృషిచేస్తామన్నారు. వీరివెంట బొమ్మన భాస్కర్‌రెడ్డి, పూసాల రాజేంద్రప్రసాద్, ఉడుముల వెంకటరెడ్డి, సాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హమాలీలకు టీషర్టులను పంపిణీ చేసిన చేర్మన్

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని సింగిల్‌విండో సొసైటీ ఆధ్వర్యంలో పవర్‌హౌజ్‌కాలనిలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న హమాలీలకు



గురువారం చైర మ్రన్ కొత్త శ్రీనివాస్ టీషర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్బ ంగా ఆయన మాట్లాడుతూ జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు పేదవ ర్గాలకు చెందిన హమాలి కార్మికులకు రక్షణకోసం పుట్టలింగమ్మ ట్రస్టు ఆధ్వ ర్యంలో టీషర్టులు అందించటం జరుగుతుందన్నారు. హమాలీకార్మికుల రక్షణకోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో వైస్ చైర్మన్ బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, ఆకుల కిరణ్, మంథని విజయ్‌కుమార్, గొబ్బూరి వంశీ, గుండా పాపారావు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనగోళ్లను వేగవంతం చేయాలి

**- సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని రూరల్ - ప్రభాతవార్త



వరిధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని గోపాల్‌పూర్, చిన్న ఓదాల గ్రామాల్లో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి కొనుగోళ్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయటంతో పాటు ట్యాబ్‌లో డేటా ఎంట్రి నమోదు ఎప్పటికప్పుడు చేస్తూ రైతులకు చెల్లింపులు త్వరితగతిన జరిగేవిధంగా చూడాలని అన్నారు. బార్‌దాన్ విషయంలో ఏలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి

# ధర్మారం గ్రామంలో ఘనంగా క్రిస్‌మస్ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలంలోని ధర్మారం, బిట్టుపల్లి గ్రామాల్లో గురువారం ఘనంగా క్రిస్‌మస్ క్యారెల్స్ వేడుకల్లో భాగంగా సెమి క్రిస్‌మస్ వేడుకలను



నిర్వహించారు. మంథనిలోని సియోను ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో క్రైస్తవుల ఇండ్లలోకి వెళ్లి క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆటపాటలతో క్యారెల్ స నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు జన్మదిన ప్రాము ఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సి పల్ కోఅప్షన్ సభ్యురాలు అంకరి పద్మజసియోను ప్రార్థనా మందిరం ఫాస్టర్లు వల్లూరి ప్రభాకర్, మంథని మార్క్, ఆజ్మీరా దయారాజ్, కలువల సామెల్, మంథని నవీన్, రాజేశ్,, వంగరి కోటేశ్, సంఘం పెద్దలు అంకరి కుమార్, మంథని ప్రసాద్, అందె రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# వంద మందికి ఉచిత కంటి పరీక్షలు

రామగిరి, డిసెంబర్15, ప్రభాతవార్త

సెంటీనరీకాలనీ లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామంలో వంద మందికి ఉచిత కంటి పరీక్షలను గురువారం నిర్వహించారు. వివరాల్లోకి వేళ్ళితే సెంటీనరీకాలనీ లైన్స్‌క్లబ్ అధ్యక్షులు మూల్మూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో కంటికి సంబంధించిన వివిధ సమస్యలతో బాధపడుతున్న వారికి సహాయం చేయాలనే లక్ష్యంతో కరీంనగర్ రేకుర్తి లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల క్యాంపును గ్రామా పంచాయితీ కార్యలయం ఆవరణలో చేప్పట్టారు. కాగా ఈ క్యాంపును సర్పంచ్ గంట పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వంద మంది కంటి సమస్యలపై పరీక్షించుకోగా 65మందికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదే విధంగా మిగిలిన 35మందికి కంటి ఆపరేషన్స్ ఆవసరమని గుర్తించి వారు కరీంనగర్ రేకుర్తిలోని కంటి ఆసుపత్రికి రేఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ గంట వెంకటరమణ రెడ్డి, ఆక్యూపర్చర్ (అయుర్వేధిక్) డాక్టర్ శరణ్య, సెంటీనరీకాలనీ లైన్స్‌క్లబ్ సభ్యులు టివి సురేష్‌బాబు, సత్యారెడ్డి, దొడ్డ శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, తదితరులున్నారు.






# పోలీస్ ఉద్యోగ అభ్యర్థులకు పౌష్టికాహారం

రామగిరి, డిసెంబర్15, ప్రభాతవార్త

మండలంలోని సెంటీనరీకాలనీలోని రాణిరుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో పోలీస్ ఉద్యోగాల సాధనకు శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు పుట్ట లింగమ్మ



చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రెండోరోజు పౌష్టికాహారంను పంపిణి చేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎల ఆధ్వర్యంలో గత 40రోజులపైగా పోలీస్ ఉద్యోగాల సాధనకు శిక్షణను ఉచితంగా అభ్యర్థులు పొందుతున్నారు. ఈ క్రమంలో ఈ వారికి పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండో రోజు పౌష్టికాహారంను మార్కెట్ కమీటి చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఇబ్రహీం, భాస్కర్ తిరుపతి, తదితరులున్నారు.

# నేటినుంచి ధనుర్మాస ప్రారంభం

**-తిరుప్పావై ఉత్సవాలు**

**-వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



నేటి సాయంత్రం నుండి ధనుర్మాసం ప్రారంభమై జనవరి 14భోగి పండుగనాడు గోదాశ్రీ రంగనాధుల కళ్యాణంతో ముగుస్తుందని నెలరోజులు శ్రీవైష్ణవులకు అత్యంత పవిత్రం, ప్రీతికరం అన్ని వైష్ణవాలయాలు తిరుప్పావై దివ్య ప్రభంద పారాయణతో మార్మోగుతు వేకువఝామునే గోదారం గనాధులను అర్చించుకొని ముక్తిని పొందే శుభమాసమని ఆసక్తిగలవారు ధీక్షలు తీసుకోవచ్చని శ్రీరామనుజదాసుడు సాదుల సుగుణాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల రోజలు గోదాఅమ్మవారి వ్రత సేవలో పాల్గొని స్వామివారి సంపూర్ణ అనుగ్రహం పొందడానికి ప్రయత్నం చేయాలని వీలు చేసుకొని తెల్లవారుజామున సమీప వైష్ణవ ఆలయాలను సందర్శించడం చేయాలన్నారు.

# సంగ్రామ యాత్రకు తరలిన బీజేపీ నేతలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేపట్టిన 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొనే భారీ బహిరంగ సభ విజయవంతం కోసం పెద్దపల్లి నియోజకవర్గం నుండి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ నాయకత్వంలో సుమారు 100టాటా ఏస్‌లలో సుల్తానాబాద్ పట్టణం నుండి బీజేపీ కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు బెజ్జెంకి దిలీప్‌కుమార్, ఆరెపల్లి రాహుల్, తాత రవి, తంగేడ రాజేశ్వర్‌రావు, దాడి సంతోష్, శ్రీనివాస్, కుమార్, ప్రదీప్, రాకేష్, నరేష్, వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై డైరెక్టర్‌తో చర్చించిన ఐఎన్‌టియుసి ప్రతినిధుల బృందం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి డైరెక్టర్ ఫైనాన్స్, పిపి అండ్ విజిలెన్స్ ఎన్.బలరాం నాయక్‌తో సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐఎన్‌టియుసి ప్రతినిధుల బృందం గురువారం చర్చించారు. వార్డు అసిస్టెన్స్ సెకండ్ లిస్ట్ వెంటనే ప్రకటించాలని వారికి పోస్టింగ్ ఇవ్వాలని, సింగరేణిలో అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లో ఉన్న వమిళా ఉద్యోగుల రక్షణ, వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారితో చర్చించి వారికి ప్రత్యేక రెస్ట్ గదులు, షెల్టర్లు ఏర్పాటు చేయాలని, డ్రిల్ ఆపరేటర్ నోటిఫికేషన్ ఇచ్చి నెలలు గడుస్తున్న ఎగ్జాం పెట్టలేదని, వెంటనే ఎగ్జాం కండెక్ట్ చేయాలని, సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న విజిలెన్స్ కేసులను న్యాయబద్ధంగా వెంటనే పరిష్కరించాలని, సింగరేణిలో అనేక ఏరియాలో అనేక సంవత్సరాల పాటు పాతుకుపోయిన లాంగ్ స్టాండింగ్ అధికారులు, కార్మికులను అనేక రకాలుగా భయభ్రాంతులకు గురి చేస్తున్నరని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, 2017 తరువాత అప్పాయింట్మెంట్ అయిన ఇపి ఎలక్ట్రిషియన్ అండ్ ఫిట్టర్‌లకు కౌన్సెలింగ్ లేకుండానే పోస్టింగ్ ఇచ్చారని, దానినిరెక్టిపై చేసి నష్ట నివారణ చర్యలు తీసుకొని కౌన్సెలింగ్ కండక్ట్ చేయాలని, భద్రత ప్రమాణాలపై కార్మికులకు అవగాహన సదస్సులు పెట్టాలని, భద్రతా ప్రమాణాలు పెంచి ప్రతి చిన్న, పెద్ద ప్రమాదాలను రికార్డ్ చేయాలని కోరారు. వీటిపై డైరెక్టర్ సానుకూలంగా స్పందించిన చెప్పారు. పాల్గొన్న వారిలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ త్రైసన్ శ్రీనివాస్, సెంట్రల్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, సెంట్రల్ క్యాంపెనింగ్ ఇన్‌ఛార్జి వికాస్ కుమార్ యాదవ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దాస్, మందమర్రి వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య, దుబ్బాసి వెంకటస్వామి పాల్గొన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్రకు తరలిన బిజెపి సేన



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రకు జగిత్యాల రూరల్ మండలం నుంచి బిజెపి శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఛలో కరీంనగర్ ప్రజా సంగ్రామ యాత్రలో బిజెపి రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో బిజెపి సేన తరలిపోయేందుకు సిద్ధం కాగా బిజెపి జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ రావు జెండా ఊపగా బిజెపి శ్రేణులు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో బిజెపి నాయకులు బొడ్డు పెద్ద గంగారాం, పన్నాల తిరుపతిరెడ్డి, రమేష్, కొక్కుల గణేష్, ఎడ్మల చంద్రశేఖర్, కొలగాని నరేష్, శెట్టి రవి తోపాటు యాభై మంది కార్యకర్తలు ఉన్నారు.

# ఇంటర్ విద్యార్థిని జడకు నిప్పు పెట్టిన మైనర్ విద్యార్థి

**- మొన్న కెజిబివిలో...నేడు మోడల్ స్కూల్‌లో**

**- భయందోళనలో విద్యార్థినిలు**

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కొందరు పోకిరి చేష్టలు చేస్తూ తోటి విద్యార్థినిల మాన ప్రాణాలతో ఆడుకుంటున్నారు. మొన్న కెజిబివిలో రాత్రి వేళల్లో వసతి గృహంలో దూరిన ఘటన మరువక ముందే ఆదర్శ కాలేజ్‌లో చదివే ఓ విద్యార్థిని జుట్టుకి నిప్పు పెట్టాడు ఓ ఘనుడు. దీంతో విద్యార్థినిలు భయందోళనలకు గురవుతున్నారు. వివరాళ్లోకి వెళితే...ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని దాదాపు అన్ని ప్రభుత్వ విద్యాలయాలు పోలీస్‌స్టేషన్‌కి కూత వేటు దూరంలోనే ఉన్నాయి. అయితే గత మూడు వారాల క్రితం ఆదర్శ పాఠశాలలో ఇంటర్ చదివే ఓ విద్యార్థినిపై అదే పాఠశాలలో 9వ తరగతి చదివే విద్యార్థి అందరూ చూస్తుండగానే తన వెంట తెచ్చుకున్న లైటర్‌తో జడకు నిప్పు పెట్టి భయందోళనకు గురిచేసి బెదిరింపులకు పాల్పడి రాక్షస ఆనందం పొందాడు. ఈ కళాశాల పోలీస్ స్టేషన్ సమీపంలో ఉండడం గమనార్హం. ఇది జరిగి మూడు వారాలు గడిచిన ఆ బాలుడిపై పాఠశాల సిబ్బంది మాత్రం ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కారణం ఆవిద్యార్థి ఓ ప్రజాప్రతినిధి దగ్గరి వాడు కావడం కారణంగా తెలుస్తుంది. స్కూల్ బ్యాగులో పథకం ప్రకారం తెచ్చుకున్న లైటర్‌తో విద్యార్థి జడకు నిప్పు పెట్టాడు అంటే ఇక ఆ విద్యార్థి గురించి చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో కెజిబివి వసతి గృహంలో రాత్రి వేళల్లో కొందరు దూరి విద్యార్థినిలను బ్లేడుతో బెదిరించినన సంగతి తెలిసిందే. అప్పటి సంఘటనలో పోలీసులు తూతూ మంత్రంగా దర్యాప్తు చేసి కేసులు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. అందువల్లనే మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి అనేవాదన స్థానికంగా వినిపిస్తున్నాయి. ఆ సమయంలో వార్తాపత్రిక ముందే హెచ్చరించింది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ముందే ప్రచురించింది. అయినా ఆధికారులు విచారణ జరపడంలో నిర్లక్ష్యం చేశారానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన సంఘటనలో విద్యార్థినికి చెడ్డపేరు వస్తుందనే భయంతో విద్యార్థిని తల్లిదండ్రులు వెనుకంజ వేయగా, కళాశాల ప్రిన్సిపాల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. జరిగిన ఘటనను పోలీసులు దృష్టిలో పెట్టుకుని ఇలాంటి సంఘటనలు పునారవృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉన్నాతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తోటి విద్యార్థినిలు కోరుతున్నారు.

**పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినాము : కళాశాల ప్రిన్సిపాల్ దాసరి నవీన్**



విద్యార్థులను తల్లిదండ్రులు ఓ కంట కనిపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. విద్యార్థిని జడను లైటర్‌తో కాల్చడంతో తోటి విద్యార్థినిలు భయందోళనకు గురయ్యారు. మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు విద్యార్థిని వాంగ్మూలంతో పాటు సాక్షులను విచారించి వాంగ్మూలం తీసుకున్నారు.

**కేసు నమోదు చేసినాం : ఎస్సై ఉమాసాగర్**



జరిగిన సంఘటన వాస్తవమే. విద్యార్థిని వాంగ్మూలం తీసుకుని కేసు నమోదు చేసినాం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటాం. ఉదయం, సాయంత్రం వేళల్లో గస్తీ ఏర్పాటు చేసినాం. అలాగే చెడు మార ్గం వల్ల కలిగే అనార్థాల గురించి విద్యార్థులకు అవగాహన

## చెరువులు కుంటలు పూడిస్తే
# సహించేది లేదు

**- టిపిసిసి ఫిషర్మేన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ**



**మల్లాపూర్ - ప్రభాతవార్త :** క్రీడా ప్రాంగణం పేరిట మత్స్యకారుల జీవనాధారమైన చెరువు కుంటలను పూడ్చితే సహించేది లేదని, చెరువుకుంటలపై మత్స్యకారులకు మాత్రమే హక్కులున్నాయని వాటిని కాలరాసే ప్రయత్నం చేస్తే మత్స్యకారులతో కలిసి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, టిపిసిసి ఫిషర్మేన్ రాష్ట్ర చైర్మెన్ మెట్టు సాయికుమార్‌తో కలిసి తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని టిపిసిసి ఫిషర్మేన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ హెచ్చరించారు. గురువారం మండలంలోని వేంపల్లి గ్రామంలో ఎర్రకుంటను సర్పంచ్ సహాయంతో కబ్జా చేసి పూర్తీగా క్రీడా ప్రాంగణంగా నిర్మిస్తున్నామని వేంపల్లి గ్రామ మత స్యకారులతో ఎర్రకుంట పూడ్చిన దగ్గర టిపిసిసి ఫిషర్మేన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు, కుంటలను పూడ్చివేయడం హేయమైన చర్య అని చెరువు, కుంటలను పూడ్చివేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని అట్టి ఆదేశాలను పెడచెవిన పెడితే కేసులు తప్పవని హెచ్చరించారు. కొందరు రాజకీయ లబ్ది కోసం మత్స్యకారుల పొట్టకొట్ట వద్దని వేడుకున్నారు. వేంపల్లి గ్రామంలో చెరువుపైన మత్స్యకారులు 160 మంది సభ్యులు బతుకు జీవనం సాగిస్తున్నారాని తెలిపారు. ఎర్ర కుంటను పూడ్చితే 160మంది సభ్యులు రోడ్డు మీద పడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. వ్యవసాయం కోసం చెరువులను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువులు ఫుల్ ట్యాంక్ లెవల్ నిర్ధారణ చేసి దాని చుట్టూ 30మీటర్ల దూరంలో ఏ విధమైన నిర్మాణన్ని చేపట్టరాదని, చెరువులో నీళ్ళు తాగిన తర్వాత ఎక్సల్ పంటలో వేసుకోవచ్చని తెలిపారు. ఎక్సల్ పంటలో బావులు తవ్వడంగాని, పూడ్చడం గాని నిర్మాణం చేపట్టడం గాని చేయరాదని హైకోర్టు జీవో ఇచ్చిందని ఆ జీవోని ఎవరైనా దిక్కరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటమాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుమ్మల లింగారెడ్డి, రోడ్డు నరేష్, దొనకొండ గంగాధర్, గుమ్ముల బీర్వూరి, రోడ్డలత, రోడ్డ హారీక, గంగపుత్ర సభ్యులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతోనే పట్టణ అభివృద్ధి

**- పార్కు అభివృద్ధికి స్వచ్ఛందంగా నిధులిచ్చిన స్థానికులకు ఎమ్మెల్యే ప్రశంసలు**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అందరి భాగస్వామ్యంతోనే పట్టణ అభివృద్ధి చేస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ ధరూర్ క్యాంప్, అమరవీరుల స్థూపం పార్కు, లింగంచెరువు అభివృద్ధి పనులను గురువారం సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని, పార్కులోకి పశువులు, ఇతర జంతువులు వెళ్లకుండా క్యాటర్ గార్డ్‌ను ఏర్పాటు చేయాలని, పట్టణ ప్రజల ఆహ్లాదానికి పార్కులు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. అనంతరం పార్కుల అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం ఉండాలని తద్వారా పట్టణ అభివృద్ధి సాధ్యం అని అన్నారు. ఈ సందర్భంగా ధరూర్ క్యాంప్ ప్రజలు స్వచ్ఛందంగా పార్కు అభివృద్ధికి నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చి పార్కు అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని తెలుపగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీన్, స్థానిక కౌన్సిలర్ శ్రీలతరామ్మోహన్ రావు, డిఈ రాజేశ్వర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కాలేజీల ఫీజులుం

**మొదటి పేజీ తరువాయి...**

మా కళాశాలలో అడ్మిషన్ తీసుకోమని మొదట చెప్పన్నారు. స్కాలర్షిప్ రాకపోయేసరికి తల్లిదండ్రులను ఫీజులు చెల్లించమని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నారు. ఇలాంటి సంఘటన సిరిసిల్ల పట్టణంలో ఒక ప్రైవేటు జూనియర్ కళాశాలలో 2019లో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థి టెన్త్ మెమో రాకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. మొదట ఫస్ట్ ఇయర్ స్కాలర్షిప్ వచ్చిన తర్వాత విద్యార్థి కాలేజీకి చెల్లించాడు. ఇంటర్ రెండవ సంవత్సరం స్కాలర్‌షిప్ రాకపోవడంతో విద్యార్థికి 11 వేల రూపాయలను చెల్లించమని కాలేజీ యాజమాన్యం అడుగుతున్నారని ఆవేదన వెలిబుచ్చాడు. 2022లో విద్యార్థి ఇంటర్ కాలేజీ నుండి వెళ్ళాడు. ఆ విద్యార్థికి ఇప్పుడు 10వ తరగతి వోకేషన్ వృత్తి విద్య కోర్సులో వేరే జిల్లాలో జాయిన్ అయ్యాడు. అక్కడ కాలేజీలో టెన్త్ షార్ట్ మెమోతో అడ్మిషన్ తీసుకున్నాడు. ప్రవేట్ ఇంటర్ కాలేజీ యాజమాన్యం ఒరిజినల్ టెన్త్ మోమో అడిగితే ఇవ్వకుండా ఫీజుల కోసం విద్యార్థిని వారి తల్లిదండ్రులను ఫీజు కోసం వేధిస్తున్నారు అని వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్మీడియెట్ అధికారులు ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాల అధిక ఫీజుల వసూళ్లపై నిఘా పెట్టాలి. పేద విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# కళాశాల ప్రాంగణం పరిశుభ్రత అందరి బాధ్యత : ప్రిన్స్‌పాల్ విష్ణువర్ధన్

**రామగిరి, డిసెంబర్15, ప్రభాతవార్త:** జేఎన్‌టీయూ కళాశాల పరిసరా ప్రాంతాలు మనందరి బాధ్యతని ప్రిన్స్‌పాల్ బి.విష్ణువర్ధన్ గురువారం అన్నారు.. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల్లో చివరి సంవత్సరం చదువుతున్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు (వాలంటీర్ల) కోఆర్డినేటర్ దుర్గారావు ఆధ్వర్యంలో కళాశాలలో క్లీన్‌అండ్‌గ్రీన్ కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముందుగా కళాశాల ఆవరణలో ర్యాలీ నిర్వహణకు సిద్ధం కాగా జెండా ఊపి ర్యాటీని ప్రిన్స్‌పాల్ బి.విష్ణువర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాల్లో ర్యాలీని నిర్వహించారు. అనంతరం కళాశాల ఆవరణలో అదే విధంగా అకాడమిక్ బ్లాక్1,2 లైబరీ, పరిసరాల్లో, కళాశాలలోని వివిధ రోడ్లసైడ్‌కు ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంను తొలిగించి క్లీన్‌అండ్‌గ్రీన్ కార్యక్రమంను విజయంతం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్స్‌పాల్ బి.విష్ణువర్ధన్ మాట్లాడుతూ మన కళాశాల ప్రాంగణం పరిశుభ్రత అందరి బాధ్యతని అన్నారు. మన పరిసరాల పరిశ్రుభంగా ఉంటేనే మనం




ఆరోగ్యంగా ఉంటామని విద్యార్థులకు గుర్తు చేశారు. అనంతరం ఈ సందర్బంగా ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు (వాలంటీర్ల)ను ప్రిన్స్‌పాల్ అభినంధించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి, కళాశాల సూపర్డ్ంట్ రవి కుమార్, సదానందం, సుమతి, అజర, వాహబ్, తిరుపతి, శ్రీధర్, వినోద్, కావ్య, తదితర వాలింటీర్లు ఉన్నారు.

# కోనరావుపేట సెస్ ఎన్నికల బరిలో ఐదుగురు







- రసవత్తరంగా మారనున్న ఎన్నికలు
- సవాలుగా తీసుకుంటున్న రాజకీయ పార్టీలు
- ఒకరు స్వతంత్ర అభ్యర్థి - మొదలైనా ఎన్నికల ప్రచారం

**కోనరావుపేట,ప్రభాతవార్త:** సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) ఎన్నికల బరిలో ఐదుగురు అభ్యర్థులు పోటీలో నిలిచారు. కోనరావుపేట మండలం నుంచి అన్ని ప్రధాన రాజకీయ పార్టీల నుంచి అభ్యర్థులను సెస్ ఎన్నికల బరిలో నిలిపాయి. అందులో ఒకరు స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలిచారు. గత కొన్నేళ్లుగా లేని సెస్ ఎన్నికలు రావడంతో అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోని తమ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలనే పట్టుదలతో వ్యుహాలను రచిస్తున్నారు. ఇప్పటికే అందరు నామినేషన్లు దాఖలు చేయడంతో ఓటరు ప్రసన్నం చేసుకునేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్యే,ఎంపీల మాదిరిగా కాకుండా వాటికి భిన్నంగా ఈ ఎన్నికలు సిద్ధం ఉండనున్నాయి. ప్రతి గ్రామంలో కరెంట్ మీటర్లు, వ్యవసాయ బావులకు ఉండే కరెంట్ మీటర్లు ఉన్న వినియోగదారులు ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. కాగా అందులో కొంత మంది మృతి చెందగా,మరికొందరి పేరు మీద మీటర్లు లేకపోవడం, పేరు మీద ఉండి, అప్‌డెట్ చేసుకున్న వినియోగదారులు మాత్రమే ఓటును వినియోగించుకోనున్నారు. కోనరావుపేట మండలంలో 28 గ్రామాలుండగా, అందులో కేవలం 6902 ఓట్లు మాత్రమే ఉన్నాయి. దీంతో పోటీలో నిలిచిన అభ్యర్థులు ఓటరు లిస్ట్ ద్వారా ప్రతి వినియోగదారుని నేరుగా కలిసి ఓటు హక్కును కోరే ఆవకాశం ఉంది. మిగితా ఎన్నికలు మాదిరిగా కాకుండా ఈ ఎన్నికలు భిన్నంగా ఉండడంతో పోటీలో ఉండే అభ్యర్థులకు ప్రచారం చేసుకునేందుకు సులభంగా ఉంటుంది. ఈ పోటీలో గతంలో సెస్ డైరెక్టర్‌గా గెలుపొందిన కోనరావుపేట గ్రామానికి చెందిన దేవరకొండ తిరుపతిని టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మద్దతు తెలిపింది. అదేవిధంగా గతంలో సెస్ చైర్మన్‌గా పని చేసిన నిజామాబాద్ గ్రామానికి చెందిన కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ మద్ధతు తెలిపిన అభ్యర్థిగా బరిలో ఉన్నారు. కొలనూర్ సింగిల్ విండోన చైర్మన్‌గా పని చేసి, బీజేపీ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఉన్న నాగారం గ్రామానికి చెందిన గోపాడి సురేందర్‌రావును బీజేపీ పార్టీ అభ్యర్థిగా ప్రకటించగా, పోటీలో నిలిచారు. కోనరావుపేట సింగిల్ విండో డైరెక్టర్ వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పల్లం సత్తయ్య బహుజన సమాజ్ పార్టీ నుంచి పోటీలో నిలిచారు. అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థిగా ధర్మారం గ్రామ సర్పంచ్ గున్నాల అరుణ భర్త గున్నాల లక్ష్మన్ సెస్ ఎన్నిలక బరిలో నిలిచారు. ఇప్పిటికే ఈ అభ్యర్థులు ప్రచారంలో తలమునకలై ఉండగా, 17న ఓటర్లు లిస్ట్ సెస్ అధికారులు పోటీలో ఉన్న అభ్యర్థులకు ఓటరు లిస్ట్ ఇవ్వడంతో పూర్తి స్థాయిలో ప్రచారంలో బిజీ కానున్నారు. ఏది ఏమైనా అందరు తమ భవిష్యత్తు మరి కొన్ని రోజుల్లో తెల్చుకోనున్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ ఇస్లాంపుర 26,27 వార్డులలో జరుగుతున్న మిషన్ భగీరథ ఇంటర్ కనెక్షన్,హౌజ్ సర్వీస్ కనెక్షన్ పనులను పరిశీలించి,త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించి,ఉర్దూ పాఠశాల,బస్తీ దవాఖానలను,ఉర్దూ ఘర్‌లను సందర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్.ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పట్టణానికి తాగునీటి కోసం ఇసుక సంచులు అడ్డం పెడితే గానీ నీరు వచ్చేది కాదని నేడు నీటి గోస తీర్చామని అన్నారు.పట్టణంలో ప్రతి ఇంటికి నాణ్యమైన పైప్‌లైన్‌ను 114 కిమీ ఇప్పటికే వేయటం జరిగింది.6 వేల ఇండ్లకు నల్లా కనెక్షన్లు ఇవ్వడం జరిగింది.జగిత్యాల పట్టణంలో 8 లక్షల లీటర్ల టాంక్ హౌసింగ్ బోర్డులో,10 లక్షల లీటర్ టాంక్ కొత్త బస్టాండ్,26 లక్షల లీటర్ల పంపు,40 కిమీ రోడ్డు ప్యాచ్ వర్క్ వేయటం జరిగింది. మొత్తంగా 43 కోట్లతో మిషన్ భగీరథ పనులు జరుగుతు న్నాయన్నారు. గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధి పనులు చేస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అవసరం ఉండేది కాదని విమర్శించారు. ప్రతి పక్షాలకు అభివృద్ధి కళ్లకు కనిపిస్తలేదని గతానికి ఇప్పటికి ప్రజలు పోల్చి చూడాలని అన్నారు.కొన్ని సంఘ విద్రోహ శక్తులు అభివృద్ధి పనులను ధ్వంసం చేయడం బాధాకరమన్నారు.పట్టణ అభివృద్ధిలో ప్రజల పాత్ర కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్‌లు అస్మ అంజూమ్ షకీల్, రజియొద్దిన్, మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, డిఈ రాజేశ్వర్, కౌన్సిలర్‌లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# అంజన్నను దర్శించుకున్న జగిత్యాల సెషన్స్ జడ్జి నీలిమ



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులోని శ్రీ ఆంజనేయ స్వామి వారిని గురువారం జగిత్యాల కోర్టు సెషన్స్ జడ్జీ నీలిమ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ఆమెకు సాంప్రదాయ రితీలో స్వాగతం పలికిన అనంతరం శ్రీ స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆమెకు శ్రీ స్వామివారి చిత్రపటాన్ని అందించి సత్కరించి శ్రీ స్వామివారి తీర్ధ ప్రసాదాలతో పాటు ఆశీర్వచనాలను అందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల కోర్టు సూపరిండెంట్ వసంత, ఆలయ అర్చకులు, అధికారులు, మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల తనిఖీ చేసిన విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు,కిష్టంపేటలోని ప్రభుత్వ పాఠశాలను మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా గురువారం అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. తరగతి గదులను మరగుదొడ్ల నిర్మాణాలను హైస్కూల్లోని భోజనశాలను పరిశీలించారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయుల బోధన తీరును స్వయంగా పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతో పాటు వినూత్న విధానంలో బోధన చేయాలని,పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష డైరెక్టర్ రమేష్,జిల్లా విద్యాధికారి మాధవి,ఎంఈఓ రాజయ్య,ఎంపీపీ నూనెటి సంపత్,ఎంపీడీవో రామ్మోహన్,సర్పంచ్ ఆడెపు శ్రీదేవి,రాజు,ఎంపీఓ గోవర్ధన్,హెచ్ఎం రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ను సన్మానించిన జిల్లా కలెక్టర్ జి.రవి

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చందోళి గ్రామంలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ఆకస్మిక తనిఖీ చేసిన జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి ఆ గ్రామంలోని పనులు పరిశీలించి, గ్రామ సర్పంచ్ అలిశెట్టి రవిని శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం సర్పంచ్ రవి మాట్లాడుతూ కలెక్టర్ మా గ్రామాన్ని సందర్శించి గ్రామాభివృద్ధి చూసి అభినందించి,నన్ను సన్మానించినందుకు సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు డిఈవో జగన్మోహన్‌రెడ్డి, ఎంపిటిసి అశోక్,ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఆశీర్వదించండి... అండగా ఉంటా...

**- చిక్కాల రామారావు - మంత్రి కేటీఆర్ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి - రైతులకు నిరంతరం సేవ చేస్తా - సెస్ అభివృద్ధే నా లక్ష్యం...**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
సెస్ ఎన్నికల్లో తనను ఆదరించి భారీ మెజారిటీతో గెలిపిస్తే ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటానని తంగళపల్లి బీఆర్ఎస్ పార్టీ సెస్ అభ్యర్థి చిక్కాల రామారావు అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్లో తంగళపల్లి మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం జరిగింది. తంగళపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ తరపున బరిలో ఉన్న చికానకల రామారావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ పట్టణంలో సమావేశం నిర్వహించి భారీ ర్యాలీ తీసి మరో నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు పద్మనాయక మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సెస్ డైరెక్టర్ అభ్యర్థి చిక్కాల రామారావు మాట్లాడుతూ మండల ప్రజలు, రైతులు ఆశీర్వదించండి నిరంతరం అండగా ఉంటా, మీ అందరికీ పెద్దన్నగా నిలుస్తా, మీకు ఏ సమస్య వచ్చినా ముందుంటా, సమస్య పరిష్కారానికి కృషిచేస్తా అన్నారు. తెలంగాణ వచ్చిన ఆరు నెలల్లో 24 గంటల కరెంటు తెచ్చుకున్నాం అని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్ నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. మంత్రి కేటీఆర్ కృషివల్ల 50 సబ్ స్టేషన్ల ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. సెస్ అభివృద్ధికి తోడ్పడి నాపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తా అని తెలిపారు. మండల సెస్ డైరెక్టర్ అభ్యర్థిగా నాకు అవకాశం ఇచ్చిన మంత్రి కేటీఆర్, జిల్లా బీఆర్ఎస్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, చేనేత పవర్‌లూమ్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ పడగల మానస, తంగళపల్లి జడ్పీటీసీ భర్త పూర్మాని రామలింగారెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, ఫ్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్, కోడూరు భాస్కర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వేణుగోపాలరావు, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మహేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంజీవ్, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సెస్ డైరెక్టర్‌గా గెలిపించండి

**- దొమ్మాటి నర్సయ్య**



**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల సెస్ డైరెక్టర్‌గా గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల సెస్ సహకార పరిధిలో 1,60,000 ఓట్లతో జరగాల్సిన ఎన్నిక ఈరోజు 80,000 ఓట్లతో జరుగుతుందన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో 14000 ఓట్లతో జరగాల్సిన ఎన్నిక 7 వేల ఓట్లకు రావడం జరిగిందన్నారు. మృతిచెందిన ఓటర్ల పేర్లను సంస్థ పాలకవర్గం మార్చకపోవడం సెస్ వైఫల్యమన్నారు. నేను గెలిస్తే గ్రామ గ్రామాన చనిపోయిన వారి పేర్లను కూర్చుండి మీటర్ల పేర్లను మార్పించడం జరుగుతుందన్నారు. కొంతమంది అధిక బిల్లులు వచ్చిన వారు సెస్ కార్యాలయం చుట్టూ తిరిగిన వారి సమస్యను పరిష్కరించలేదన్నారు. ఇప్పటికీ ట్రాన్స్ఫార్మర్‌లు కాలిపోతే రైతులకు సకాలంలో అందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్కే సాహెబ్, నాయకులు గంట బుచ్చగౌడ్, మొగుళ్ళ మధురెడ్డి, రొడ్డ రామచంద్రం, కిషన్, కోనేటి పోచయ్య, చెట్పల్లి బాలయ్య, గుర్రం రాములు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ టౌన్ సెస్ డైరెక్టర్ అభ్యర్థి




**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ టౌన్(1) సెస్ డైరెక్టర్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొజ్జ భారతి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. వేములవాడ పట్టణం నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులతో తరలివెళ్లి సిరిసిల్ల సెస్ ఎన్నికల కార్యాలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు.

# జీవితంలో భాగమైన 'తేనీరు'..

**- విక్కుర్తి లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయుడు**



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలంలోని ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ 'టీ'(తేనీరు) దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు టీ(తేనీరు) ఆవశ్యకతను విషదీకరించి, వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆంగ్లేయుల నుంచి వలస వచ్చిన టీ అలవాటు మనకు జీవితంలో ఒక భాగమైందని, అనేకులకు టీ తాగనిది పొద్దు గడవదని, నిజ జీవితంలో తేనీటి ఘుమఘుమలతోనే దినచర్య ప్రారంభించేవారు ఎందరో ఉన్నారని, నేడు అన్ని వేళల్లో టీ తాగడం సర్వసాధరణమైందని, ధనిక పేద అనే తేడా లేకుండా అందరూ టీని సేవిస్తారని, ఇంటికి వచ్చిన అతిథులకు మొదటగా మర్యాదగా అందించేది టీనేనని, మంచినీటి తర్వాత ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది తాగుతున్నది టీయేనని, ముఖ్యంగా మన దేశంలో టీ లవర్స్ కోట్లలో ఉన్నారని పైగా మన దేశం నుండి చాలా దేశాలకు టీ ఎగుమతి అవుతుందని అసోం, డార్జిలింగ్‌లకు టీ(తేయాకు) పరంగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, టీ తాగడం కూడా ఆరోగ్యమైనదని, మానసిక ఉత్తేజం కలుగుతుందని, గుండె సంబంధిత వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుందని, రక్తంలోని కొవ్వు పదార్థాలను కరిగిస్తుందని, శరీరంలో చెడు ప్రభావాలను తగ్గించడంలో కొన్ని రకాల టీలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయని, వీటికి నానాటికి ఆదరణ పెరుగుతుందని, గ్రీన్, లెమన్, హనీ, బ్లాక్, అల్లం, మసాలా, బాదం టీలు ఈ జాబితాలో ఉన్నాయని, మధుమేహ బాధితులకు గ్రీన్, బ్లాక్ టీలు ఆరోగ్యకరమని పలు పరిశోధనల ద్వారా తెలిసిందని, అలాగే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో రకాల టీలు అందుబాటులో ఉన్నాయని, భారత్‌తో పాటు తెలంగాణలో కూడా వివిధ రకాల టీలను సేవిస్తున్నారని, ఇరానీ, అస్సాం, ఫ్లేవర్, చాక్లెట్, మసాలా, హెర్బల్, ఇలాచి, బిస్కెట్ అందుబాటులో ఉన్నాయని, ఒక్కో రకం టీకి ఒక్కోరకం ప్రత్యేకత ఉంటుందని, మన ఈ పరిశ్రమ ఉత్పత్తులు ప్రస్తుతం ప్రపంచ ఉత్పత్తులలో 31 శాతం ఉండగా, ఎగుమతుల్లో దేశం నాలుగవ స్థానంలో ఉందని, భారతదేశం యొక్క స్థూల జాతీయోత్పత్తి వృద్ధిలో, విదేశీ మారక ద్రవ్యం ఆదాయంలో టీ పరిశ్రమ చాలా కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, రవి, మమత, సాహితి, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి మహమ్మద్ జాకీర్ ఆర్థికసాయం



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల కేంద్రానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి ఇదే గ్రామానికి చెందిన మహమ్మద్ జాకీర్ 5 వేల రూపాయల ఆర్థికసాయం తన కూతురి చేతుల మీదుగా యువతి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ నెల 17వ తారీఖున యువతి వివాహం జరుగుతున్న విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న జాకీర్ గురువారం యువతి కుటుంబ సభ్యులకు వివాహ ఖర్చుల కోసం ఐదు వేల రూపాయల నగదుతో పాటు పెళ్లి పట్టు చీరను యువతి కుటుంబ సభ్యులకు అందజేసి తన మంచి మనసు చాటుకున్నారు. యువతి తండ్రి సుద్దాల దేవయ్య రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. నిరుపేద యువతి వాహానికి దాతలు ఆదుకోవాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ ఆజీమ్ సోషల్ మీడియాలో పబ్లిష్ చేయడంతో దాతలు ముందుకు వచ్చి యువతి వివాహానికి విరాళాలు అందజేస్తున్నారు. 5000 రూపాయలను పట్టుచీరను అందజేసిన జాకీర్‌కు యువతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. రెండు రోజుల్లో జరగబోయే వివాహానికి ఇంకా దాతలు ముందుకు వచ్చి వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ ఆజీమ్ కోరారు.

## సెస్ డైరెక్టర్ స్థానానికి శ్రీనివాసరావు నామినేషన్

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి సెస్ డైరెక్టర్ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నాల శ్రీనివాసరావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. పొన్నాల శ్రీనివాసరావు పార్టీ అనుచరులతో ర్యాలీగా తరలివెళ్లి ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే మా విజయానికి సోపానాలన్నారు. పొన్నాల శ్రీనివాస్‌రావును నాయకులు పోతరాజు నగేష్, మర్రి మల్లేశంలు బలపరిచారు.

## బిజెపిలోకి సెస్ మాజీ చైర్మన్

**-రసవత్తరంగా మారుతున్న రాజకీయం**



**చందుర్తి, ప్రభాతవార్త :**
సెస్ మాజీ చైర్మన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. టిఆర్ఎస్ పార్టీలో కీలక నేతగా ఉన్న అల్లాడి రమేష్ ఎమ్మెల్యే రమేష్ బాబుకు దూరంగా ఉన్నారు. సెస్ ఎన్నికల నామినేషన్లు కొనసాగుతున్న నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థిగా అల్లాడి రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. గత రెండు రోజుల నుండి ఎమ్మెల్యే రమేష్‌బాబు అల్లాడి రమేష్‌పై తీవ్రారోపణలు చేయగా ఎలాగైనా ఎమ్మెల్యే రమేష్‌బాబును ఎదుర్కోవాలనే ఉద్దేశంతోనే అల్లాడి రమేష్ బిజెపి పార్టీలో చేరినట్లు తెలిసింది. అల్లాడి రమేష్ చందుర్తి డైరెక్టర్‌గా అతని భార్య నళిని వేములవాడ టౌన్ డైరెక్టర్‌గా, సోదరుడు కృష్ణ రుద్రంగి డైరెక్టర్‌గా నామినేషన్లు దాఖలు చేశారు. ఏది ఏమైనా అల్లాడి బిజెపిలో చేరడంతో నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా మారింది. చందుర్తి మండలంలో అధికార పార్టీ అభ్యర్థి శ్రీనివాస్‌రావు బిజెపి అభ్యర్థి అల్లాడి రమేష్ మధ్య తీవ్ర పోటీ నెలకొనే అవకాశం ఉంది.

## ఛలో గుమ్లాపూర్ రాజ్యాంగ శిక్షణ తరగతులు

### -- కరపత్రం విడుదల చేసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాచర్ల సాగర్

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:* డిసెంబర్ 22,23 తేదిలలో చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో నిర్వహించే రాజ్యాంగ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాచర్ల సాగర్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద గురువారం కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఈనెల 22,23 తేదిలలో చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో రాజ్యాంగ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యున్నతమైనటువంటి రాజ్యాంగాన్ని ఈ దేశానికి అందించిన మహానీయుడు అని అన్నారు. ఆయన రాసినటువంటి రాజ్యాంగాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ అంబేద్కర్ కల్పించిన హక్కులను, అధికారాలను తుంగలో తొక్కి రాజ్యాంగాన్ని అబాసు పాలు చేస్తున్నారని ఇది గమనించిన రాష్ట్ర అధ్యక్షులు గజ్జల కాంతం సైనిక వ్యవస్థ లాంటి ఉద్యమాన్ని నిర్మించాలని సదుద్దేశంతో బహుజనులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించుట కొరకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జమ్మికుంట ఉమ్మడి మండల కేంద్రంలో రాజ్యాంగ రక్షణ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బత్తుల పాండు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మైన సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ, జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, జిల్లా కార్యదర్శి మరిపల్లి చక్రపాణి, రెనుకుంట్ల సారయ్య, ఇల్లందకుంట మండల అధ్యక్షులు మడిపల్లి చక్రపాణి, మండల నాయకులు రాకేష్, రాజేందర్, రమేష్, శ్రీనివాస్, సంపత్, ఓదెలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్‌కు కాళీమాత ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు చేసిన దేశిని కోటి

*జమ్మికుంట, ప్రభాత వార్త:* భారత రాష్ట్ర సమితిగా ఎన్నికల సంఘం గుర్తించిన అనంతరం మొదటిసారిగా ఢిల్లీ పర్యటనలో భాగంగా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం చంద్రశేఖర్ రావుకి కలకత్తా కాళీమాత అనుగ్రహం, ఆశీస్సులు ఉండాలని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి కాళీమాతకు ప్రత్యేక పూజలు చేశారు. దేశ రాజకీయాలలో కేసీఆర్ చక్రం తిప్పాలని తెలంగాణ తరహాలో దేశం మొత్తం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ తరహాలోనే దేశం మొత్తం అద్భుతమైన సువరిపాలన అందించాలని కాంక్షిస్తూ గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం తెలంగాణ ప్రభుత్వ మాజీ అనుసంధాన అధికారి దొంత రమేష్, జమ్మికుంట టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేశిని కోటి ఆధ్వర్యంలో కలకత్తా కాళీకామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... దేశ రాజకీయాలలో కేసీఆర్ నూతన అధ్యాయం లిఖించి ప్రభంజనం సృష్టించబోతున్నారని కేసీఆర్‌కి కాళికామాత అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు.




## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేసిన దాతలు

*జమ్మికుంట, ప్రభాత వార్త:* శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి నూతన ఆలయ నిర్మాణానికి, అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి భారీగా విరాళాలు అందజేశారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి అభివృద్ధికి దాతలు విరాళాలు ఇవ్వడం చాలా సంతోషమని ఆలయ నిర్మాణ కమిటి కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. మన భారతదేశంలో సనాతన హిందూ ధర్మం, నాలుగు పాదాల మీద నడవడం, విదేశీయులు కూడా మన ధర్మాన్ని ఆచరించడం, ప్రతి నిరుపేద ప్రజలు కూడా భక్తితో మన హిందూ ధర్మాన్ని ఆచరించడం ధర్మం యొక్క విశిష్టత అర్థమవుతుందన్నారు. మన హిందూ ధర్మాన్ని కాపాడాలని తన వంతుగా దేవాలయాల అభివృద్ధి కోసం పని చేస్తున్నారు. జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ - సుజాత శ్రీ చక్రం, శంఖచక్రం, తాంబాలం, శటగోపంలు, బచ్చు ప్రేమలత - శివకుమార్ వెండి శటారితో పాటు జర్మనీ కొట్టు మంగళ హారతులు వివిధ ప్రమిదలు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ రావికంటి రాజు - వాసవి రూ. 11,116 లు అభివృద్ధి కోసం విరాళాలు అందజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు కోరారు.



## ఘనంగా వల్లాభాయ్ పటేల్ వర్ధంతి వేడుకలు

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:* భారత దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లాభాయ్ పటేల్ 72వ వర్ధంతి వేడుకలను కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపి కార్యకర్తలు గురువారం మహాత్మనగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సుగ్గి జగదీశ్వరాచారి మాట్లాడుతూ..... నైజాం ఆకృత్యాలపై ఉప ప్రధాని గా ఆయన చేసిన సాహసోపేతమైన సైనిక చర్యలను కార్యకర్తలకు వివరించారు. స్వాతంత్ర్య సంగ్రామ పోరాటంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. సర్దార్ యొక్క ఆలోచనలతోనే తెలంగాణలో స్వేచ్ఛాయుత వాయువులు పీలుస్తున్నామని తెలిపారు. అనంతరం కరీంనగర్‌లో జరిగే జాతీయ బిజెపి అధ్యక్షులు జేపి నడ్డా బహిరంగ సభకు బయలుదేరి వెళ్ళినట్లు అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల పదాధికారులు పాల్గొన్నారు.



## సంగ్రామ యాత్ర ముగింపు సభకు భారీగా తరలి వెళ్ళిన బిజెపి నాయకులు

*జమ్మికుంట, ప్రభాత వార్త:* కరీంనగర్ ఎంపి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సమావేశానికి జమ్మికుంట పట్టణం, మండలం నుండి బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వెళ్ళారు. హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సూచన మేరకు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్ళారు. బిజెపి జమ్మికుంట పట్టణశాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో యువ రైతు మృతి

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:* జమ్మికుంట మండలంలోని వావిలాలకు చెందిన గొర్ల కొమురయ్య (38) అనే యువ రైతు మిర్చి తోటలో పనిచేసుకుంటూ గుండెపోటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. తోట ఎక్కువ భాగం చీడపీడలు పట్టి బాగాలేదని భార్యతో తరచూ అనేవాడని, మనోవేదనకు గురై మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతునికి భార్య రజిత, ఒక కూతరు, ఒక కుమారుడు ఉన్నారు.



## ఓదెలలో మండల స్థాయి గణిత ప్రతిభాపాటవ పోటీలు

*ఓదెల, ప్రభాత వార్త:* జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాధికారి (పెద్దపల్లి) మాధవి ఆదేశాల మేరకు తెలంగాణ గణిత ఫోరం పెద్దపల్లి జిల్లా విభాగం సూచనల మేరకు ఓదెల మండలంలోని ప్రభుత్వ కెజిబివి, మోడల్ స్కూల్ కి చెందిన 10 వ తరగతి విద్యార్థులకు గురువారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఓదెల నందు మండల స్థాయి గణిత ప్రతిభ పాటవ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం నుండి సుమారు 36 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో విజేతలుగా గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, మెడల్స్ బహుకరించి జిల్లా స్థాయిలో తెలుగు మీడియంలో పి. హరిచరణ్ (జడ్‌పిహెచ్ఎస్ ఓదెల), డి. స్పందన (జడ్‌పిహెచ్ఎస్ ఓదెల), జె. కళ్యాణి (కెజిబివి ఓదెల ), ఇంగ్లీష్ మీడియం నుండి హరినిధి (జడ్‌పిహెచ్ఎస్ కొలనూర్), వి. అక్షయ్ రామ్ (జడ్‌పిహెచ్ఎస్ పోత్కపల్లి), కె. ఆకాష్ (జడ్‌పిహెచ్ఎస్ ఓదెల), అశ్విన్ (జడ్‌పిహెచ్ఎస్ కొలనూర్), మోడల్ స్కూల్ విభాగంలో జి. జ్యోతి (టిఎస్ఎమ్ఎస్ ఓదెల), బి. అనిత (టిఎస్ఎమ్ఎస్ ఓదెల), పి. అక్షర (టిఎస్ఎమ్ఎస్ ఓదెల) ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎండి. జావిద్, జడ్‌పిహెచ్ఎస్ ఓదెల ఇంచార్జి హెచ్ఎం, ఎండి. జానీ, జడ్‌పిహెచ్ఎస్ కొలనూర్ ఇంచార్జి హెచ్ఎం కె. మల్లయ్య, టిఎమ్ఎఫ్ మండల శాఖ బాధ్యులు వెంకటస్వామి, జి. మోహన్, అశోక్, వివిధ పాఠశాలల గణిత ఉపాధ్యాయులు, ఎం. జయపాల్ రెడ్డి, డి. రామచంద్రం, పి. రాము, ఎస్. వెంకటస్వామి, ఎండి. అష్రఫ్ జహ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు వెళ్ళిన బిజెపి మండల నాయకులు

*ఓదెల, ప్రభాత వార్త:* ఓదెల మండలంలో వివిధ గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు కరీంనగర్‌లో జరిగే 5 వ ప్రజా సంగ్రామ ముగింపు సభకు ఓదెల మండలం బిజెపి నాయకులు భారీగా తరలివెళ్ళినారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.... రాష్ట్రంలో రానున్నది బిజెపి పరిపాలనా అని ప్రజలంతా భారత దేశ నరేంద్ర మోదీ వెంట ఉన్నారని, రానున్న రోజుల్లో ఈ కుటుంబ పాలనను అంతమొందించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శనిగరపు రమేష్, ఓదెల బిజెపి నాయకులు తీర్థాల కుమారస్వామి, మెరుగు రంగన్న, గోశెట్టి సురేష్, ఏంబాడి మల్లేష్, రామినేని రాజేంద్ర ప్రసాద్, దాత రాకేష్ తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విజ్ఞాన్ సోషల్ యాక్టివిటీస్ వెల్ఫేర్ సొసైటి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

విజ్ఞాన్ సోషల్ యాక్టివిటీస్ వెల్ఫేర్ సొసైటి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏఓ సురేందర్ తెలిపారు. గురువారం డీఆర్‌డీఓ కార్యాలయంలో విజ్ఞాన సోషల్ ఆక్టిఇవిటీస్ వెల్ఫేర్ సొసైటి జిల్లా కోఆర్డినేటర్ నాగేశ్వర్‌రావు డిఆర్‌డీఓను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ విజ్ఞాన్ వెల్ఫేర్ సొసైటి ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇస్తామని తెలిపారు. విజ్ఞాన్ సొసైటి ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రజలకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. సమాజంలో పెరుగుతున్న మూఢ నమ్మకాల దృష్ట్యా మూఢనమ్మకాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తామని సూచించారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి సురేందర్ మాట్లాడుతూ విజ్ఞాన్ సోషల్ ఆక్టివిటీస్ వెల్ఫేర్ సొసైటి సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఉచిత శిక్షణలు ఉపయోగించుకుని అభివృద్ధి బాటలో ఎదగాలని సూచించారు.




## ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషిచేయాలి

### ... జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**కెరమెరి,ప్రభాతవార్త :**

జిల్లాలో గత సంవత్సరం ఇంటర్మీడియెట్‌లో రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచిన కుమ్రం భీం ఆసిఫాబాదన జిల్లాను ఫలితాలు సాధించి ప్రథమ స్థానంలో నిలిచే విధంగా అధ్యాపకులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం జిల్లాలోని కెరమెరి మండలంలో గత ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బిపిసి, ఎంపిసి ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. ఆయా సబ్జెక్టులకు సంబంధించి విద్యార్థులను ప్రశ్నలు అడిగి, వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందంతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ విద్యలో జిల్లాలోను రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలవడం అభినందనీయమని, ఆదే స్ఫూర్తితో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధిస్తూ వార్షిక పరీక్షలతో ఈ సంవత్సరం ప్రథమ స్థానం సాధించే విధంగా కృషిచేయాలని తెలిపారు. విద్యార్థుల పఠన సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితులపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వంజిరి, కోయవాగు గ్రామాల్లో షీటీం సేవలపై అవగాహన

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**

మహిళల రక్షణ కోసమే షీటీం ఏర్పాటు చేయడం జరిగిందని, షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని షీటీం ఇంచార్జి ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. గురువారం కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి, కోయవాగు గ్రామాల్లో షీటీం సేవలపై స్వయం సహాయక సంఘాల సభ్యుల మహిళలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. షీటీం పనితీరు. మహిళల అక్రమ రవాణా, మహిళల హెల్ప్‌డెస్క్, బాల కార్మికులు,బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషన్ మీడియా వేధింపులు,లింగ సమానత్వం, తదితర వాటి గురించి వివరించారు. మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం.9346987215 కాల్ చేయాలన్నారు. మహిళల భద్రతకే షీటీం పనిచేస్తుందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్‌లు రమా, సునిత, స్వయం సహాయ సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**

పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు చౌక్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఉమ్మడి రాష్ట్ర ఏర్పాటులో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు పాలెపు మురళీధర్, పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కంభం పాటి సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి చలిమెల ప్రశాంత్, కోశాధికారి రాచకొండ కిరణ్, వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కంభం పాటి సంతోష్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

పొట్టి శ్రీరాములు వర్ధంతిని వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు చౌక్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఉమ్మడి రాష్ట్ర ఏర్పాటులో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ వాసవి క్లబ్, ఇంటర్‌నేషనల్ వైశ్య ఫెడరేషన్, కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండా ప్రమోద్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరి ఎక్కిరాల శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు కొడిపాక రవీందర్, ఆర్యవైశ్యులు చెట్ల ప్రశాంత్, గుండా నాగేశ్వర్, గోగుల శ్రీనివాస్, పాత విశాల్, సభ్యులు పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## పీజీ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**

తెలంగాణలోని వివిధ విశ్వవిద్యాలయాలో పీ.జి(స్నాతకోత్తర స్థాయి)లో ప్రవేశాల కొరకు నిర్వహించిన ప్రవే పరీక్షలో కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ







కళాశాలలో డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి వివిధ విశ్వ విద్యాలయాలు, అనుబంధ కళాశాలల్లో సీట్లు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డి. లక్ష్మినర్సింహం తెలిపారు. గణిత విభాగంలో ముంజం దేవేంద్ర 316వ ర్యాంక్, తెలుగు విభాగంలో బనార్కర్ మయూరి 316వ ర్యాంకు, రాజనీతి శాస్త్రంలో సయ్యద్ అఫ్జల్ 333వ ర్యాంకు, భౌతిక శాస్త్రంలో ఎస్.సౌజన్య 361వ ర్యాంకు, తెలుగు విబాగంలో కె.ఉమాదేవి 1612 ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ప్రస్తుతం డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు జనవరి నెల నుండి పి.జి ప్రవేశ పరీక్ష కొరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పి.జి ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## లాభసాటి పంటలపై రైతులకు శిక్షణలు

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

లాభసాటి పంటలను సాగు చేసేలా రైతులకు ప్రయోగాత్మకంగా శిక్షణలు అందించాలని ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిలాన ఐటిడిఏ ఉద్యానవన సర్సరీ, రైతు శిక్షణ కేంద్రంను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. మామిడి తోటలో భూమి చదును పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పీఓ మాటాడుతూ లాభసాటి పంటలు సాగుచేసేలా రైతులకు ఉద్యాన వన శిక్షణ కేంద్రం ద్వారా ప్రయోగాత్మకంగా శిక్షణలను అందించాలని సూచించారు. ఆధునిక వ్యవసాయ పద్దతులపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. నర్సరీలో మొక్కల పోషణకు మందులు వేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉద్యానవనశాఖ అధికారి ఎంఏ నదీమ్, పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త

# కొనసాగుతున్న పోలీసు శారీరక దేహదారుఢ్య పరీక్షలు

### - జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

గురువారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో ఏడు రోజు పోలీసు కానిస్టేబుల్స్, ఎస్సై ఉద్యోగాలకు సంబంధించి రెండవ ప్రక్రియలో భాగంగా శారీరక దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా పూర్తయ్యాయని జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఉదయం నాలుగు గంటల నుంచి అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో పోలీసు హెడ్ క్వార్టర్స్ రావడం వల్ల జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవ తీసుకొని ఉదయం పూటనే అభ్యర్థులందరికీ పరుగు పందెం పూర్తి అయ్యే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. శారీరక దేహదారుఢ్య పరీక్షలు సీసీటీవీ నిఘాలో కొనసాగుతాయని, అభ్యర్థుల పట్ల ఎటువంటి పక్షపాతం లేకుండా, విధులలో అలసత్వం వహించకుండా పోలీసు సిబ్బంది ఎల్లవేళలా అభ్యర్థులకు సరైన న్యాయం చేకూరే విధంగా వ్యవహరిస్తుంటారని తెలిపారు. ఈపరీక్షలు ఈనెల 19వ తారీకు వరకు కొసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సి సమయ్ జాన్ రావు, డీఎస్పీలు ఉమేందర్, ఎన్‌ఎస్‌వి వెంకటేశ్వరరావు, ఎస్ ఉపేందర్, సీహెచ్ నగేందర్, ఐ జీవన్‌రెడ్డి, ఎస్ సుందర్‌రావు, పోలీసు కార్యాలయం ఏవోయూనూస్ అలీ, సూపరింటెండెంట్లు జోసెఫిన్, ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదిలాబాద్‌ను అభివృద్ధిలో ముందు ఉంచుతాం

### - ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

రోజురోజుకు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న ఆదిలాబాద్ నియోజక వర్గం మరింత అభ్యున్నతి సాధించేలా స్థానిక ఎమ్మెల్యే జోగురామన్న అహర్నిశలు పాటు పడుతున్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను గుర్తిస్తూ వాటి పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తున్నారు. ముఖ్యంగా మారుమూల గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఏళ్లుగా ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కార మార్గం చూపుతున్నారు. అందుకు అనుగుణంగానే ఆదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి తాజాగా రూ.60కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఆయా శాఖల నుంచి ఉత ర్వులు విడుదల కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. నిధులు మంజూరు కావడం పట్ల ఎమ్మెల్యే జోగురామన్న హర్షం వ్యక్తం చేశారు. నిధుల మంజూరుకు చొరవ చూపిన ముఖ్యమంత్రి, ఆయా శాఖల మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### - జిల్లా యాదవ యూత్ ప్రధాన కార్యదర్శి మేకల రవికాంత్ యాదవ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

అందరూ ఐక్యమత్యంగా ఉంటేనే సంఘం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యాదవ్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రవికాంత్ యాదవ్ అన్నారు. యాదవ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం తలమడుగు మండలంలోని భరంపూర్, అర్లి గ్రామాల్లో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా ఎదగాలన్నారు. ఐక్యమత్యంగా ఉంటే అన్ని సాధ్యమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లయ్య, ఉపాధ్యక్షులు దాడి మహేశ్ యాదవ్, భరంపూర్ అధ్యక్షులు రవితేజ, అర్లి అధ్యక్షులు ఎర్రని ప్రభాకర్, నాయకులు శశికాంత్, అనిల్, లస్మన్న తదితరులు పాల్గొన్నారు.



# అట్రాసిటీ కేసును విచారించిన ఏసీపీ తిరుపతిరెడ్డి

లక్షెట్టిపేట రూరల్, ప్రభాతవార్త :

మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఓ వ్యక్తిని కులం పేరుతో దూషించి, దాడి చేసిన ఘటనలో అందిన ఫిర్యాదు మేరకు మంచిర్యాల ఏసీపీ తిరుపతిరెడ్డి గురువారం విచారణ చేపట్టారు. ఫిర్యాదు దారుని ఇంటి వద్ద జరిగిన సంఘటన, కత్తితో జరిగిన దాడి వివరాలను సంబంధిత బాధితుడిని అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా సాక్షులను సైతం విచారించి, వివరాలు నమదు చేసుకున్నారు. అనంతరం ఏసీపీ విలేకరులతో మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ప్రకారం అందరికీ సమాన హక్కులు ఉన్నాయని, ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకొని సమాజంలో ఉత్తమ పౌరులుగా రాణించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ విచారణలో ఏసీపీ వెంట ఎస్ఐ లక్ష్మణ్, ఏఎస్ఐ రాములు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# జన్నారం అటవీ రేంజ్ పరిధిలో అటవీ అధికారుల దాడులు

జన్నారం, ప్రభాతవార్త :

కవ్వాల్ టైగర్ జోన్ జన్నారం రేంజ్ అటవీ పరిధిలోని కామన్‌పల్లి, టిజిపల్లి గ్రామాల్లో అటవీ అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలపను స్వాధీనం చేసుకున్నారు. పైన తెలిపిన రెండు గ్రామాల్లో అక్రమ కలప నిల్వ ఉన్నట్లు అందిన సమాచారం మేరకు జన్నారం అటవీ రేంజ్, ఇందన్‌పల్లి అటవీ రేంజ్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బందితో కలిసి అటవీ అధికారులు కామన్‌పల్లి, టిజిపల్లి గ్రామాల్లో దాడులు నిర్వహించగా సుమారు 49 వేల రూపాయల విలువ చేసే టేకు సైజులు, టేకు పలకలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఎలాంటి ధృవ పత్రాలు లేని మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు అటవీ అధికారులు తెలిపారు.



# చలో ఢిల్లీ కరపత్రాన్ని విడుదల చేసిన మున్సిపల్ చైర్మన్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

బీజేపీ మోసాలను ఎండగడుతూ డిసెంబర్ 19న మాదిగల లొల్లి అనే నినాదంతో జంతర్ మంతర్‌లో నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని కోరారు. ఈసందర్భంగా మహా సభను విజయవంతం చేయాలంటూ మున్సిపల్ చైర్మన్ సమక్షంలో గోడపత్రాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం టీఎస్ ఎమ్మార్పీఎస్ 28 సంవత్సరాలుగా పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. అలాగే కేంద్రం ప్రభుత్వ విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలను పై ఉద్యమించాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈకార్యక్రమంలో ప్రవీణ్, బొజ్జ ఇస్తారి రమేశ్, ఇస్తారి రాజేశ్వర్, శివకుమార్ పాల్గొన్నారు.

# నేరడిగొండ సంఘాన్ని విజిట్ చేసిన ఏజీఎం

నేరడిగొండ,ప్రభాతవార్త:

మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయాన్ని



గురువారం జిల్లా ఏజీఎం నారాయణ తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించారు. లావాదేవీలు సక్రమంగా జరపాలని తెలియజేశారు. ఈసందర్భంగా ఏజీఎం సహకార సంఘం సిబ్బంది, మేనేజర్ పి. శైలజ, డీఆర్ మోహన్‌లను మర్యాద పూర్వకంగా సన్మానించారు.

# అనంత లోకాలకు ప్రతీక అయ్యప్ప స్వామి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి గ్రామంలో గురువారం నిర్వహించిన అయ్యప్ప పడిపూజకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ హాజరయ్యారు. అనంతరం అన్నదానకార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని కోరారు. ఈకార్యక్రమంలో రమేశ్‌రెడ్డి, విరకుమార్, హనుమండ్లు, ఉద్ధవ్, పొచ్చన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో బంగల్‌పేట్ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం

### - పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దంపతులు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, మంత్రి సతీమణి విజయలక్ష్మి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా హంపీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీస్వామీజీ వేద మంత్రోశ్చరణల మధ్య, భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్టాపన, శిఖరస్థాపనను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో, దైవభక్తుడైన ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో నిర్మల్ నియోజకవర్గంలో 132 గ్రామపంచాయతీల్లో, 42 వార్డుల్లో ఇలా ప్రతీ ఊరికి, వార్డుకు ఒక్క దేవాలయాలను నిర్మించామని తెలిపారు. మహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని రూ.3 కోట్ల నిధులు వెచ్చించి కృష్ణ శిలలతో ఆలయాన్ని పున: నిర్మించామని చెప్పారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన భక్తులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. నిర్మల్ పట్టణం నుంచే కాకుండా ఎళ్లపెల్లి, అనంతపేట్, నీలాయిపేట్, మేడిపల్లి, ఎల్లారెడ్డిపేట్ గ్రామాల నుంచి భక్తులు వందలాది సంఖ్యలో తరలివచ్చి మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి చైర్మెన్ కొడుకల గంగాధర్, కమిటి





సభ్యులు అన్ని ర్పాట్లు చేశారు. అలాగే పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కమీషనర్ అనీల్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మెన్ విజయలక్ష్మి, ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోల మురళీదర్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ రాజేంధర్, ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి, బంగల్‌పేట్, రాంరావుబాగ్ వార్డుల కౌన్సిలర్లు బిట్లింగు నవీన్, ఆదుముల్ల రమాదేవి పద్మాకర్, కౌన్సిలర్ ఎడిపెల్లి నరేంధర్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఫైడే ను డ్రై డేగా నిర్వహించాలి

### - రోడ్లపై దుమ్ము, చెత్తలేకుండా చూడాలి

### - మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తిచేయాలి

### - జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

గ్రామీణాభివృద్ధి పనుల పురోగతి, మిషన్ భగీరథ పనులపై గురువారం రోజు జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడేతో కలిసి పాలనాధికారి సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనాలు, శేగ్రిగేషన్ షెడ్లు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, సానిటేషన్ పురోగతిపై మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రోడ్లపై మట్టి, చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. సానిటేషన్ అస్సలు బాగాలేదని అసహనం వ్యక్తం చేశారు. పట్టనాలు, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగానే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెడుతుందని వాటిని సక్రమంగా అమలు చేసే బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బందిపై ఉందన్నారు. మిగిలివున్న తెలంగాణ క్రీడా ప్రాంగణాల పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. పల్లె ప్రకృతి వనాలు ప్రతీరోజు సందర్శించి వాటి సంరక్షణ బాధ్యత పక్కాగా అమలు చేయాలని అన్నారు. హరితహారంలో భాగంగా బ్యాగ్ ఫిల్లింగ్ చేసి సీడ్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. నర్సరీలో డిమాండ్‌లో ఉన్న మొక్కలను ప్లాంటేషన్ సిద్ధం చేయాలని, నిర్మల్ జిల్లాను పచ్చదనం, పరిశుభ్రత, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంచేందుకు అధికారులు సంబంధిత శాఖల సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీలు విధులకు సకాలంలో హాజరవ్వాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ఈ సమీక్షలో డిఆర్‌డిఎ విజయలక్ష్మి, ఎంపిడివోలు, ఎంపివో, ఏవోలు తదితరులు పాల్గొన్నారు.



## గణిత ప్రతిభ పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపిక

*పాలకుర్తి, ప్రభాతవార్త.*

జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు తెలంగాణ గణిత ఫోరం మండల స్థాయిలో గురువారం గణిత ప్రతిభ పాఠవ పోటీలన నిర్వహించింది. తెలంగాణ గణిత ఫోరం మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పదవ తరగతి విద్యార్థులకు ఈ గణిత ప్రతిభ పాఠవ పోటీలను నిర్వహించడం జరిగిందని అన్నారు. బసంతనగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతి ఉన్నత పాఠశాల నుంచి ఆంగ్ల మాధ్యమం నుంచి ముగ్గురిని, తెలుగు మాధ్యమం నుంచి ముగ్గురిని విజేతలుగా ఆహ్వానించడం జరిగిందని అన్నారు. వీరిలో తెలుగు మాధ్యమం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్నాల నుంచి బి.తేజశ్రీ ప్రథమ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బసంతనగర్ నుంచి ఎం.అఖిల ద్వితీయ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్నాల నుంచి జి.వైశాలి తృతీయ స్థానాల్లో నిలిచారు. అలాగే ఆంగ్ల మాధ్యమం నుంచి జడ్పిహెచ్ఎస్ కుక్కగుడూరు నుంచి ఎ.కళాంజలి ప్రథమ, జడ్పిహెచ్ఎస్ కుక్కలగుడూర్ నుంచి ఎ.సాత్విక ద్వితీయ, జడ్పిహెచ్ఎస్ ఎఫ్‌సిఐ నుంచి జి.అనిల్ కుమార్ తృతీయ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డి.లక్ష్మి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సరిత, తెలంగాణ గణత ఫోరం మండల మండల ప్రధాన కార్యదర్శి బి.శ్రీధర్, విఇధ పాఠవాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు టి.ప్రేమ్‌కుమార్ తెలిపారు. మండల స్థాయి నుంచి ఎంపికైన వారికి త్వరలోనే జిల్లా స్థాయిలో పోటీలు ఉంటాయని తెలిపారు.



# నిర్మల్ వార్త

## అడెల్లి పోచమ్మను దర్శించుకున్న ఉమ్మడిజిల్లా ఎక్సైజ్ అధికారి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని అడెల్లి శ్రీ మహాపోచమ్మ అమ్మవారిని గురువారం రోజు ఉమ్మడి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి



జి.శ్రీనివాస్‌రెడ్డి దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. అలాగే సారంగాపూర్ మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదిలాబాద్ అసిస్టెంట్ కమీషనర్‌ను జి.శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ సిఐ సుందలసింగ్, సిబ్బంది స్థానిక గౌడ కులస్థులు ప్రవీణ్‌గౌడ్, నిఖిల్‌గౌడ్, నవీన్‌గౌడ్, సాయికృష్ణగౌడ్, ఆలయ సిబ్బంది శ్రీనివాస్‌శర్మ, సోని తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న విశ్రాంత ఉద్యోగులు

*జన్నారం, ప్రభాతవార్త :*

రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసి



విశ్రాంత ఉద్యోగులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. జన్నారం మండలం ఇందన్‌పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలకు వచ్చే రోజుల్లో ఉండే చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విశ్రాంత ఉద్యోగులు వారి సొంత డబ్బులతో దుప్పట్లు కొనుగోలు చేసి నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అడ్డగూరి భూమన్న, సభ్యులు దుర్గా ప్రసాద్, జి.మురళి, తారా చందు, రాజయ్య, లింగం, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## పొన్నాల నామినేషన్‌కు తరలిన నాయకులు

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి సెస్ డైరెక్టర్ స్థానం కోసం అధికార పార్టీ, శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో గురువారం పొన్నాల శ్రీనివాస్‌రావు నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమానికి చందుర్తి మండల ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిరిసిల్లకు తరలివెళ్లారు. ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, కేడిసిసి డైరెక్టర్ జలగం కిషన్‌రావు, సింగిల్విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, ఏఎంసి అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు దప్పుల అశోక్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, సింగిల్విండో డైరెక్టర్లు, నాయకులు నామినేషన్ కార్యక్రమానికి తరలివెళ్లారు.

## దేశ సౌభాగ్యం కోసం సీఎం కేసిఆర్ బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేశారు

### -టీఆర్ఎస్ మైనార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖజా

బెల్లంపల్లి, ప్రభాతవార్త:

దేశ సౌభాగ్యం కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని బీఆర్ఎస్ మైనార్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాజా తెలిపారు.



గురువారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్‌గా పేరు గావించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మైనార్టీలు ముఖ్య భూమిక పోషించిన విషయాన్ని గుర్తించిన సీఎం కేసిఆర్ బీఆర్ఎస్ పార్టీ కిసాన్ విభాగం జాతీయ కమిటిలో మొదటి ప్రాధాన్యతనివ్వడం గొప్ప విషయమన్నారు. దేశ హితం కోసం నూతన రాజకీయ ఒరవడితో సీఎం కేసిఆర్ ప్రజా సంక్షేమ పథకాలను దేశ వ్యాప్తం చేయనున్నారని ఆయన తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. కేసిఆర్ ఆశయాలకనుగుణంగా మైనార్టీలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మైనార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ యూసుఫ్, నాయకులు మీర్జాకథీర్, సయ్యద్ తాహేర్, షేక్‌మహ్మద్, కె.సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ మళ్లింపు కేసుల పై సమీక్ష సమావేశం

నస్పూర్, ప్రభాతవార్త:

అటవీ పరిరక్షణ చట్టం (ఎఫ్ సీ) ప్రకారం అటవీ మళ్ళింపు ప్రతిపాదనల పురోగతి పై గురువారం సిసిసి సింగరేణి గెస్ట్ హౌస్‌లో నోడల్ ఆఫసర్ (పీసీసీఎఫ్) గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆర్అండ్‌బి, ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఐఆర్‌టిహెచ్ రోడ్లు పంచాయితీరాజ్, ఎల్‌డబ్ల్యూఈ జిల్లాలో రోడ్లు, సింగరేణి యొక్క 12 కేసులతో సహ 180 కంటే ఎక్కువ ప్రతిపాదనలపై సమీక్షించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ ఇటీవల అటవీ పరిరక్షణ నియమాలలో కొన్ని మార్పులు చేయబడ్డాయని తెలిపారు. ప్రత్యేకించి దశ 1 క్లియరెన్స్, వివిధ ఏజెన్సీలు ఉల్లంఘనలను కలిగి ఉన్న ప్రతిపాదనల ప్రాసెసింగ్ యొక్క చెల్లుబాటుకు సంబంధించి ఉందని దీనివల్ల వివిధ శాఖలు అటవీశాఖల మధ్య చురుకైన విధానం సమన్వయ ప్రయత్నాలతో ప్రాధాన్యతా ప్రాతిపదికన ప్రతిపాదనలను ప్రాసెస్ చేయడం అవసరమని అన్నారు. పని విధానాల్లో జాప్యం కలిగించడం, రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యకాలపాల అమలును ప్రభావితం చేయడం ద్వారా ప్రతిపాదనలను సమర్పించేటప్పుడు కొత్త నియమాలు,మార్గదర్శకాల ప్రకారం సమయ రేఖలను ఖచ్చితంగా పాటించాలని పర్గేయన్ అధికారులను అభ్యర్థించారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, పెద్దపల్లి, భూపాలపల్లి డీఎఫ్‌ఎలతో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్రకు బయల్దేరిన బిజెపి నాయకులు

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ చేపట్టిన ఐదవ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు బహిరంగ సభకు మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మునిమంద రమేష్ జెండా ఊపి బెల్లంపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల కార్యకర్తలతో కలిసి బయలుదేరడం జరిగింది. వారితో పాటు అసెంబ్లి కన్వీనర్ రాచర్ల సంతోష్ వివిధ మండలాల అధ్యక్షులు, మండలాల పదాధికారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.



## రైల్వే సమస్యలు పరిష్కరించాలి

### -ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, ప్రభాతవార్త:

ఢిల్లీలో ఇండియన్ రైల్వేస్ చైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్



వినయ్ కుమార్ త్రిపాఠిని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఎంపి వెంకటేష్‌నేత కలిసి బెల్లంపల్లిలోని పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్ళారు. తాండూర్ మండలం రేచిని రోడ్ రైల్వే స్టేషన్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని, రాంనగర్ అండర్ బ్రిడ్జి గూర్చి, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో గ్రాండ్ ట్రంక్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, దక్షిణ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళను నిలుపుదల చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ వినయ్‌కుమార్ త్రిపాఠి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు.

## అటవీశాఖ అధికారికి వినతి పత్రం అందజేత

నస్పూర్, ప్రభాతవార్త:

నస్పూర్ మునిసిపల్ పరిధిలో ఎన్‌హెచ్ 132 రోడ్డు విస్తరణ పనులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా త్వరితగతిన పూర్తయ్యే విధంగా ప్రభుత్వం



నుంచి మంజూరు చేయబడిన రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నయని ఇందుకు అటవీశాఖ నుండి ఎలాంటి ఆటంకాలు లేకుండా త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని కోరుతూ నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ వినతి పత్రాన్ని అటవీశాఖ అధికారి మోహన్‌చంద్ర పర్గేయన్ (పీసీసీఎఫ్)కు సిసిసి గెస్ట్ హౌస్‌లో గురువారం నాడు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు పంబాల గంగా, బెడికె లక్ష్మి, బౌతు లక్ష్మి, చిడం మహేష్, వంగ తిరుపతి, కురిమిల్ల అన్నపూర్ణ, ఎండీ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా సామగ్రి అందజేత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

అల్లూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రికెట్ బ్యాట్స్, వాలీబాల్ మొదలైన క్రీడా సామగ్రిని శ్రీచైతన్య సేవా సమితి నిర్వహకులు బొడ్డు వినయ్ అందించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, 18వ డివిజన్ కార్పొరేటర్ బాదె అంజలి దేవి హాజరై వాటిని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గంద్ర వెంకట రమణారెడ్డి, ఆర్జీ 2 టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, టిబిజికెఎస్ నాయకులు కాంతాల కిషన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రాజమౌళి, మారెల్లి మల్లారెడ్డి, రవీందర్, శ్రీకాంత రావు, ప్రధానోపాధ్యాయులు బి.గోపిక్రిష్ణ, ఉపాధ్యాయులు రాజేశ్వరీ, మమత, మల్లేశ్వరీ, విద్యార్థినీ, విద్యార్థులున్నారు.

# మంచిర్యాల వార్త



## బాధిత కుటుంబానికి పరామర్శ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండల బాలయ్యపల్లి టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దుర్గం అశోక్ కుటుంబ సభ్యురాలు దుర్గం లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో



మృతి చెందగా గురువారం బిఆర్ఎస్ పార్టీ దళిత సంఘాల ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి సానుభూతి వ్యక్తం చేయడంతో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల దళిత సంఘాల నాయకులు వంతడపుల సంపత్, కొయ్యడ మురళి, బోయిని తిరుపతి, పారునంది జలపతి, ఖమ్మం కృష్ణ, అనోద శ్రీనివాస్, కొమ్ము సంపత్, కిన్నెర సతీష్, అంజి, సంపత్, అజయ్, మల్లేష్, గోదారి కనుకయ్య, కామెర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు బయలుదేరిన నాయకులు

వీణవంక, ప్రభాత వార్త:

ఎంపి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సమావేశానికి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల



రాజేందర్ సూచన మేరకు నియోజకవర్గం నుండి బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివెళ్ళారు. ఈ కార్యక్రమాన్ని అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, కో కన్వీనర్ మాట్ల రమేష్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ కుసుంభ సతీష్, హుజురాబాద్ మండల అధ్యక్షులు రావుల కుమార్, ప్రదాన కార్యదర్శి కొండల్ రెడ్డి, జిల్లాకార్యదర్శి బింగి కరుణకర్, జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యం రావు, పొన్నాల అనిల్ కుమార్, రాకేష్, రానా ప్రతాప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పోత్కపల్లిలో అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన సర్పంచ్ రాజిరెడ్డి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో సర్పంచ్ రాజిరెడ్డి తన ఇంటి వద్ద అయ్యప్ప స్వామిదీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములందరికి బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆళ్ళ రాజిరెడ్డి దంపతులు వారి స్వగృహంలో అన్నదానం బిక్ష కార్యక్రమం నిర్వహించారు. వారికి ఆ అయ్యప్ప స్వామి కరుణ కటాక్షలు ఉండాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు.



# ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం ప్రదర్శించవద్దు

**- లబ్దిదారులకు తక్షణమే రుణాలు అందించాలి**
**- అధికారులు సమన్వయంతో పని చేయాలి**
**- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి అన్నారు.సెప్టెంబర్ 2022కు సంబంధించిన త్రైమాసిక సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అర్హులైన లబ్దిదారులకు తక్షణం రుణ సదుపాయం తక్షణమే అందించాలని ఆదేశించారు.జిల్లాలోని బ్యాంకు రుణ లక్ష్యాలు సెప్టెంబర్ 30 నాటికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్ శుక్రవారం సంబంధిత ఏజెన్సీ సంస్థలతో డిసిసి,డిఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు.గత సమావేశంలో చర్చించిన అంశాల పట్ల బ్యాంకర్లు అధికారులు తీసుకున్న చర్యలను సమీక్షించారు.జిల్లాలో ఎస్సీ సబ్‌ప్లాన్ కింద పెండింగ్‌లో ఉన్న 18 యూనిట్లు తక్షణమే గ్రౌండ్ చేయడమే కాకుండా యూసిలు అప్లోడ్ చేయాలని ఆదేశించారు.జిల్లా వ్యవసాయ రుణాలకు సంబంధించి ఖరీఫ్ 1293 కోట్లు,పంట రుణం 855 కోట్లు వ్యవసాయ టర్మ్ రుణాలు మంజూరు చేస్తూ,వార్షిక రుణ ప్రణాళిక కింద మొత్తం 1497 కోట్ల రుణాల్ని మంజూరు చేశామని వివరించారు.అలాగే వీధి వ్యాపారులకు సంబంధించి





మొదటి విడతలో 11294 మందికి రెండవ విడతలో 3454 మందికి రుణాలు మంజూరు చేశామని తెలిపారు.మూడో విడత రుణాలు ఆశాజనకంగా లేవని దీనిపై అన్ని బ్యాంకులు తక్షణం అర్హులైన లబ్దిదారులకు రుణ సదుపాయం అందించాలని సూచించారు.అలాగే సూక్ష్మ చిన్న,మధ్యతరహా రుణాల కింద్ర 132 కోట్లు,ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం కింద్ర 114 మందికి మంజూరు చేశామని తెలిపారు.జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న స్వశక్తి సంఘాలకు 296 కోట్లు,పట్టణ ప్రాంత సంఘాలకు 30 కోట్లు అందించాలని తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు ప్రైవేటు బ్యాంకులు పలుమార్లు సమావేశం నిర్వహించినప్పటికి కొన్ని స్కీంలలో ఆశించిన స్థాయిలో పురోగతి లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.బ్యాంకర్లు స్టాండప్ ఇండియా స్కీం,ఫార్మ్,ఫిషరిస్ పశుసంవర్ధక పథకాలపై ఎక్కువ శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బి.ఎస్ లత,స్థానిక అదనపు కలెక్టర్ మంద మకరంద్,లీడ్ బ్యాంకు మేనేజర్ పొన్న వెంకటరెడ్డి,ఆర్బీఐ ఎల్‌డిఓ సాయిచరణ్,నాబార్డ్ డిడిఎం మనోహర్‌రెడ్డి,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ వంశీకృష్ణ,ఎస్బీఐ రీజినల్ మేనేజర్ ఫణిశ్రీనివాసులు,ఎఫ్ఎల్సీ,కోట మధు సూధన్‌తో పాటు వివిధ బ్యాంకుల ఉన్నత అధికారులు,సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరంట్‌ను అంబానీ, అదానీకి అమ్మేవాళ్లు కావాలా

**- రైతులను కంటికి రెప్పలా కాపాడుకునే కెసిఆర్ కావాలా...?**
**- మోటర్లకు మీటర్లు పెట్టేందుకు మోడి కుట్ర**
**- సెస్ ఎన్నికల్లో 15 డైరెక్టర్ స్థానాలను గెలుచుకుంటాం**
**- మానకొండూరు, చొప్పదండి ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్**



**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** కరంట్‌ను అంబానీ, అదానీకి అమ్మేవాళ్లు కావాలా..రైతులను కంటికి రెప్పలా కాపాడుకునే సిఎం కెసిఆర్ కావాలా ప్రజలు ఆలోచించాలని మానకొండూరు ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్‌లు అన్నారు గురువారం సిరిసిల్లలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో కరంట్ లేక రైతులు నానా ఇబ్బందులు పడ్డారని, కరంట్‌కు వ్యతిరేకంగా పుట్టిందే గులాభి జెండా అన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా రైతులకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్న రాష్ట్రం దేశంలో తెలంగాణ మాత్రమేనని పెర్కొన్నారు. మోటర్ల వద్ద మీటర్లు పెట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కరంట్‌ను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని వారు విమర్శించారు. రైతులను ఆదుకునేందుకు రైతు భీమా సౌకర్యం కల్పించిన గొప్ప వ్యక్తి సిఎం కెసిఆర్ అని తెలిపారు. తెలంగాణలో మిగిలింది ఒక్క సెస్ మాత్రమేనని దీనిని కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ సెస్ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేస్తోందో తెలియదని బిజెపి వాళ్లను నమ్మవద్దని ప్రజలను కోరారు. బిజెపి పార్టీ నేతలు కరంట్ దొంగలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అందరు రైతులని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకా రైతులకు ఇబ్బందులు, చేనేత కార్మికుల బాదలు తొలగిపోయాయని తెలిపారు. ఒకప్పుడు ఈ ప్రాంతమంతా ఎడారి ప్రాంతమని ప్రస్తుతం మద్యమానేరు జలాశయంతో పాటు జిల్లాలోని చెరువులు నీటితో నిండడంతో రైతులు పంటలు పండిస్తున్నారని తెలిపారు. కెటిఆర్ నాయకత్వంలో జిల్లాలో 15 డైరెక్టర్ స్థానాలను గెలుచుకుని సెస్‌పై బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, టెక్స్‌టైల్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, టిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులకు ఋణాలను వెంటనే మంజూరు చేయాలి

**- అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**






**కరీంనగర్,ప్రభాతవార్త:** వీధి వ్యాపారులకు,రెండవ విడత ఋణాలను వెంటనే మంజూరు చేయాలని,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు.గురువారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో వీధి వ్యాపారులకు,రెండవ విడత ఋణాల మంజూరులో బ్యాంకు అధికారులు సానుకూలంగా వ్యవహరించాలని సూచించారు.కొత్తగా వచ్చే వారికి అవకాశం కల్పించడంతో పాటు త్వరితగతిన ఋణాలు మంజూరయ్యేలా అధికారులు వ్యవహరించాలని ఆదేశించారు.సమస్యలు ఉన్నచోట ప్రత్యేకాధికారులను నియమించాలని సూచించారు.మున్సిపాలిటీలలో క్రీడాప్రాంగణాల కొరకు అనువైన స్థలాలను గుర్తించాలని,మన ఊరు మనబడి కార్యక్రమంలో బాగంగా పాఠశాలల్లో అభివృద్ధి పనులను నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు.మున్సిపాలిటీలలో భువన్,డైరెక్ట్ రెవెన్యూ కలెక్షన్‌పై ప్రత్యేక దృష్టి సారించి మున్సిపల్ వేతనాలు,ఇతర కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.భువన్‌లో జీయోట్యాగింగ్ సక్రమంగా జరిగేలా చూడాలని,నూతన నిర్మాణాలను 100శాతం అనుమతులు పొంది ఉండేలా చూడాలని పేర్కొన్నారు.ట్యాక్స్ కలెక్షన్లపై బిల్ కలెక్టర్లతో ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని,నూతన మున్సిపాలిటీలలో సిబ్బంది కొరత ఉన్నచోట కేటాయించి విఆర్ఓలను వాడుకోవాలని తెలిపారు.ట్రెడ్ లైసెన్సులు లేకుండా వ్యాపారాలు జరగకూడదని,ట్రెడ్ లైసెన్స్ పై వ్యాపారుల్లో అవగాహన కల్పించాలని తెలిపారు.వైకుఠదామాలు,ఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్‌వెజ్ మార్కెట్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తియ్యేలా చేడాలని,జిల్లాలో బయోమైనింగ్ పనులు సక్రమంగా జరగాలని,సమస్యలు తలెత్తకుండా మున్సిపల్ కమీషనర్ పర్యవేక్షించాలని ఆదేశించారు.మన ఊరు మనబస్తి కార్యక్రమంలో బాగంగా నివాసయోగ్యంకాని భవనాలు, కార్యాలయాలను తొలగించాలని అన్నారు.మున్సిపల్ పరిదిలోని పాఠశాలను అందంగా తీర్చిదిద్ది 20 నాటికి ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి తరగతి గదిలో 4ట్యూబ్‌లైట్లు,రెండు ఫ్యాన్లు ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కొన్ని చోట్ల పనులు అసంపూర్తిగా జరుగుతున్నాయని,వాటిపై ప్రత్యేకదృష్టిని సారించి ప్రభుత్వ పాఠశాలలను అదునాతన హంగులతో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడి మెప్మా రవీందర్,మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్,ఎల్‌డియం,మున్సిపల్ కమీషనర్లు,బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

## సంవత్సరాల తరబడి మన్నికగా, గుర్తిండిపోయేలా నాణ్యతగా పనులు చేపట్టాలి

**- పాఠశాల విద్యా శాఖ సంచాలకులు ఎ.శ్రీదేవసేన**





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సంవత్సరాల తరబడి మన్నికగా, గుర్తిండిపోయేలా నాణ్యతతో మన ఊరు మన బడి పనులు చేపట్టాలని పాఠశాల విద్యా శాఖ సంచాలకులు ఎ.శ్రీదేవసేన తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాఠశాల విద్యా శాఖ సంచాలకులు ఎ.శ్రీదేవసేన, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, సమగ్ర శిక్ష అదనపు రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.రమేష్‌లతో కలిసి తొలిమెట్టు, మన ఊరు మన బడి కార్యక్రామలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పాఠశాల విద్య సంచాలకులు శ్రీదేవసేన మాట్లాడుతూ జిల్లాలో మన ఊరు మన బడి కింద ఎంపిక చేసిన 191 పాఠశాలల్లో 30లక్షలు లోపు ఉన్న 173 పాఠవాలల్లో 98శాతం గ్రౌండింగ్ అయిందని, 30లక్షలకు పైగా ఉన్న 18 పాఠశాలల పనులకు గాను ఒక పాఠశాల మాత్రమే పనులు ప్రారంభం అయినట్లు ఆన్‌లైన్‌లో వెంటనే అప్డేట్ చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ మన ఊరు మన బడి తొలిమెట్టు అమలును రోజు జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో పర్యటించి పరిశీలించడం జరిగిందని, జిల్లాలో మన ఊరు మన బడి కార్యక్రమం మొదటి దశలో భాగంగా పనులను 191 పాఠశాలల్లో చేపట్టగా, ప్రతి మండలానికి రెండు స్కూల్స్ చొప్పున 28 మోడల్ స్కూల్స్‌లలో మన ఊరు మన బడి పనులు పూర్తి కానున్నట్లు తెలిపారు. సమావేశం కంటే ముందు పాఠశాల విదాయ సంచాలకులు ఎ.శ్రీదేవసేన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి శ్రీరాంపూర్‌లోని జడ్పిహెచ్ఎస్ పాఠవాల, ప్రైమరీ పాఠవాలలను, కిష్టంపేటలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ పాఠశాలను సందర్శించి జరుగుతున్న మన ఊరు మన బడి పనులను పరిశీలించారు. ప్రైమరీ పాఠశాలలో అమలు చేస్తున్న తొలిమెట్టు కార్యక్రమాల ఫలితాలపై క్షేత్ర స్థాయిలో విద్యార్థులను ప్రశ్నించి ఆమె తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్, మండల క్లస్టర్ నోడల్ అధికారులు తదితరులున్నారు.

## నియోజకవర్గంలో రోడ్ల పునరుద్ధరణకు రూ.54 కోట్లు మంజూరు

**- మంత్రులు కేటిఆర్, దయాకర్‌రావు, ప్రశాంత్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపిన శాసనసభ్యులు చెన్నమనేని రమేష్**

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ నియోజకవర్గంలో రోడ్ల పునరుద్ధరణకు రూ.54 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రులు కేటిఆర్, దయాకర్‌రావు, ప్రశాంత్‌రెడ్డిలకు వేములవాడ శాసనసభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ నుండి కోరుట్ల ప్రధాన రోడ్డుకు రూ.13 కోట్లు, బావుసాయిపేట నుండి వెంకట్రావుపేట రోడ్డుకు రూ.1.84 కోట్లు, హన్మాజీపేట నుండి బావుసాయిపేట రోడ్డుకు రూ.3.32 కోట్లు, వట్టిమల్ల నుండి నిమ్మపల్లి రోడ్డుకు రూ.1.70 కోట్లు, మర్రిగడ్డ నుండి సనుగుల రోడ్డుకు రూ.2.88 కోట్లు, హన్మాజీపేట నుండి మూడపల్లి రోడ్డుకు రూ.1.06 కోట్లు, హన్మాజీపేట నుండి బొల్లారం రోడ్డుకు రూ.83 లక్షలు, సంకెపల్లి నుండి రునరదవరం రోడ్డుకు రూ.50 లక్షలు, నాగారం నుండి ధర్మారం రోడ్డుకు 100 లక్షలు, ఆర్అండ్‌బి రోడ్డు నుండి రుద్రంగి ఎస్సీ కాలనీ రోడ్డుకు రూ.20 లక్షలు, కిష్టంపేట నుండి బండపల్లి రోడ్డుకు రూ.25 లక్షలు, చెక్కపల్లి నుండి వట్టెంల రోడ్డుకు రూ.2.60 కోట్లు, మల్లారం రోడ్డులోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.70 కోట్లు, కట్లకుంట నుండి తొంబారావుపేట రోడ్డుకు రూ.72 లక్షలు, గంభీర్పూర్ నుండి బొమ్మెన రోడ్డుకు రూ.30 లక్షలు, సిరికొండ నుండి తక్కెళ్లపల్లి రోడ్డుకు రూ.326 లక్షలు, బొమ్మన వద్ద బ్రిడ్జి నిర్మాణానికి రూ.103 లక్షలు, దుంపేట నుండి కథలాపూర్ రోడ్డుకు రూ.122 లక్షలు, ఒద్యాడ నుండి ఒబులాపూర్ రోడ్డుకు రూ.145 లక్షలు, మేడిపల్లి నుండి గోవిందారం రోడ్డుకు రూ.107 లక్షలు, భీమారమ్ నుండి వెంకటరావుపేట రోడ్డుకు రూ.22 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. ప్రతిపాదించిన మిగిలిన రోడ్ల, బ్రిడ్జిల నిర్మాణానికి వచ్చే ఫిబ్రవరి మాసంలో ఆమోదం కొరకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు.